నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | మార్చి 24, 2024 | www.navatelangana.com

ఇసుక డంపులు సీజ్



నవతెలంగాణ- బాలానగర్
బాలానగర్ మండల పరిధిలోని మోతీ ఘనపూర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 13 లో ఆరు ట్రాక్టర్ విలువచేసే ఇసుకను బాలానగర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి శనివారం నిల్వ ఉన్న ఇసుకను మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.
తహసిల్దార్ వివరణ : బాలానగర్ మండల పరిధిలోని మూతి ఘనపూర్ ఇసుకను డప్పు చేయటంతో మూతి ఘనపూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇసుక డప్పులు చేయడంతో ఆ ఇసుకను రెవెన్యూ కార్యాలయంలో డప్పు చేశామని ఇసుకను మంగళవారం వేలం వేస్తామని ఇసుక కావాలనుకున్నవారు మంగళవారం ఉదయం బయట ధర కంటే 200 తక్కువకు ఇస్తామన్నారు.

బాధిత కుటుంబాలకు లక్ష్మారెడ్డి పరామర్శ




నవతెలంగాణ బాలానగర్.
బాలానగర్ పరిధిలోని నందారం గ్రామానికి చెందిన నాగయ్య(70).చిన్న రేవెల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం (61) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం బీఆర్‌ఎస్ నాయకుల ద్వారా తెలుసుకొని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శనివారం వెళ్లి ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించారు.ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలను వర్తింపజేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

రానున్న పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
హైదరాబాద్ లోని గాంధీభవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీప్ దాస్ మున్షీ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ విభాగం పార్లమెంటరీ స్థాయి సమావేశం నిర్వహించారు. ఆదివాసి కాంగ్రెస్ విభాగం రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా ఎస్టీ సెల్ విభాగం నాయకులతో జరిగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్యక్రమాలపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ ఎస్టీ సెల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ లింగం నాయక్, నాగర్ కర్నూల్ కోఆర్డినేటర్ రఘు నాయక్, గద్వాల జిల్లా అధ్యక్షుడు శివ, మహబూబ్నగర్ పట్టణ అధ్యక్షుడు రవి నాయక్, కోఆర్డినేటర్ శ్రీహరి నాయక్, సలహాదారులు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నోటు పుస్తకాల పంపిణీ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిగారిని వివిధ సందర్భాలలో కలవడానికి వచ్చిన వారు బొకేలు శాలువాల కు బదులుగా ఇచ్చిన నోటు పుస్తకాలను, పెన్నులను ఎమ్మెల్యే ఆదేశానుసారం శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు.జిల్లా కేంద్రంలోని షాషాబ్ గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు పాత దావఖాన ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉపయోగపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ సిబ్బంది అనిల్, భరత్, అమర్నాథ్‌రెడ్డి, రాజశేఖర్, కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు జమీర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారాలపై అవగాహన



నవ తెలంగాణ- మిడ్జిల్
పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్లు కల్పన , సావిత్రి తెలిపారు. శనివారం మండల కేంద్రంతో పాటు సింగం దొడ్డి అంగన్వాడి సెంటర్లో పోషక ఆహారాలపై బాలింతలకు గర్భవతులకు అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొలకెత్తిన విత్తనాలు బాలింతలు గర్భవతులు తీసుకోవడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు . గర్భవతిగా ఉన్నప్పుడు ఆకుకూరలు, గుడ్లు, పాలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. సింగం దొడ్డి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో అన్న ప్రసన్న చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లీలావతి , మంజుల, నర్మదా ఏఎన్ఎం గీత ఆశా వర్కర్లు చెన్నమ్మ, విజయలక్ష్మి అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రోలర్ బాండ్ లను నిషేదించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనీఫ్ అహ్మద్



నవతెలంగాణ -మహబూబ్ నగర్
ఎలక్ట్రోలర్ బాండ్ లను నిషేదించి , కేంద్ర ప్రభుత్వం పై చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనీఫ్ అహ్మద్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన పత్రికలతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కార్‌వి వెన్నుపోటు రాజకీయాలు అని, వారు చేసేవన్నీ కుట్రలు కుతంత్రాలే అని , కేంద్ర ప్రభుత్వ ఒంటెత్తు పోకడలతో ప్రజలు విసిగిపోతున్నారని మహబూబ్ నగర్ ఆయన ఆరోపించారు. పారిశ్రామిక వేత్తల కు ప్రజాధనాన్ని దోచి పెట్టేందుకు ఇచ్చి పుచ్చుకునే దోరణి లో ఎన్నికల సందర్భంగా ఆస్తుల ను కూడ పెట్టుకొని, ప్రజల సంక్షేమం విస్మరించి ఎలొక్ట్రొరల్ బాండ్ పేరున పారిశ్రామిక వేత్తల కోసం పనిచేస్తున్న బిజేపి సర్కారుకు ఈ సారి ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని , బిజేపి అవినీతి పై సుప్రీంకోర్టు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వివిధ పారిశ్రామిక వేత్తల ద్వారా 6060 కోట్ల పై చిలుకు ఎలక్ట్రోలర్ బాండ్ మీద బిజేపి సర్కారు కు లబ్ధి చేకూరిందని,ఇది క్విడ్ ప్రో పద్ధతిలో బిజేపి సర్కారు పూర్తిగా అవినీతి లో కూరుకుపోయిందని, ఆ సర్కారు ను దించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి పక్షాలను దోషులు గా చూపిస్తూ , తమ మాట వినని ముఖ్యమంత్రులను సైతం కటకటాలు లెక్కించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, అదే బిజేపి సర్కారు లో ఉన్న వారంతా సుద్దపూసలే అన్నట్లు బిజేపి సర్కారు ప్రవర్తిస్తుందని, బిజేపి కి అధికారి దాహం ఎంత ఉందో ప్రజలు గమనిస్తున్నారు అని ఆయన ఆరోపించారు.పార్లమెంటు ఎన్నికలు తరుముకొస్తున్న వేళ కేంద్ర ప్రభుత్వం ఇడి, ఐడి అంటూ బెదిరింపులకు పాల్పడుతూ అందరినీ తన కనుసన్నల్లో ఉంచుకోవాలి అని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలహీన పరిచేందుకు మోడి సర్కారు ప్రయత్నిస్తుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్థంభింపచేశారని ఆయన ఆరోపించారు. యుద్ధం చేయాలంటే క్షేత్ర స్థాయిలో పనిచేయాలి కానీ వెన్నుపోటు పొడిచే విధంగా ప్రవర్తించరాదని, ఆయన కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు.

పోలీస్ బాస్ ..రాజకీయ బాస్

అయ్యేనా..?

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి.రాజకీయ నాయకులు ఉన్నత పదువుల కోసం పార్టీలు మారిపోతున్నారు. ముఖ్యంగా మాజీ ఎంపీలు జగన్నాథం పి.రాములు ఒకరు కాంగ్రెస్‌లోకి మరొకరు బీజేపీలోకి చేరిపోయారు. ఎస్సీ గురుకులాల ముఖ్యకార్యదర్శిగా ఉన్న ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తీసుకుంటున్న కీలకమైన నిర్ణయాలు పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ప్రగతి బవన్‌ను ఏనుగులతో తొక్కిస్తాన్న ప్రవీణ్‌కుమార్ అదే ప్రగతిభవన్‌లో రాజీకుదుర్చుకోవడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. బీఆర్ఎస్‌ను తుదముట్టిస్తానన్న ఆయన అదేపార్టీ నుండి ఎంపీగా నాగర్‌కర్నూల్ నుండి బరిలో నిలవడం విస్మయానికి గురిచేస్తోంది.

- ఐపీఎస్ నుంచి గురుకులాల కార్యదర్శి
- శరవేగంగా రాజకీయ మార్పులు
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిర్ణయాలతో క్యాడర్‌లో సందేహాలు
- కేసీఆర్ ఆదేశాల మేరకు రాజకీయాలకు వచ్చాడంటూ ప్రచారం..?



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిబద్ధత పట్ల ఎవరికీ ఎలాంటి సందేహం లేదు. ఐపీఎస్‌లో ఉంటూ...ఆయన నిబద్ధత పనిచేయడం వల్లనే ఆయనకు సోషల వేల్ఫేర్ గురుకులాల ముఖ్యకార్యదర్శిగా అవకాశం కల్పించారు. గురుకులంలో ఉంటూ... అయన అనేక సేవలు అందించారు. దళిత విద్యార్థిను లను హిమాలయ శాఖరాలను అదిరోహించేలా చేశారు. ఉన్నత ప్రమాణాలు కల్గిన విద్యను దళితులకు అందించేలా కృషి చేశారు. ఆయన సర్వీసు పూర్తిగాకుండానే ఉద్యోగానికి రాజీనామా చేసి బీఎస్పీలో చేరారు. ముఖ్యంగా ప్రగతి బవన్‌ను ఎనుగులతో తొక్కిస్తానని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ఐక్యతతో రాజ్యాధికారం సాధిస్తానని అన్నారు. శాసన సభ ఎన్నికల్లో సిర్పూర్ నుండి పోటీ చేసి ఓడిపోయారు. ఆతర్వాత నాగర్‌కర్నూల్ ఎంపీగా పోటీ చేస్తానని చెప్పారు. అంతలోనే బీఆర్‌ఎస్‌తో పోత్తు సైతం ఉంటుందన్నారు. పోత్తుసమయంలోనే దళత యువత వ్యతిరేకించింది. బీఆర్ఎస్ తదమ ుట్టిస్తానన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఇప్పుడు బీఆర్‌ఎస్‌తో పోత్తుపెట్టుకుంటే ఎలా సహించాలని కొందరు ప్రశ్నించారు. తాజాగా బీఎస్‌పీకి రాజీణామా చేసి బీఆర్ఎస్‌లోనే చేరడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

కేసీఆర్ వదలిన బాణమేనా...
గురుకులా ముఖ్యకార్శిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీలో చేరే సమయంలోనే కేసీఆర్ సలహాలు సూచనల మేరకే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్‌పీ చేరారు అనే విమర్శలు వచ్చాయి. ఆతర్వాత బీఎస్‌పీతో పోత్తు సైతం ఖరారయ్యింది. దీంతో ఆపార్టీ ఛీఫ్ పోత్తు ఎలా పెట్టుకున్నారని చివాట్లు పెట్టడంతో ఆయన పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరి నాగర్‌కర్నూల్ ఎంపీగా టికెట్ సంపాదించారు. ఈ పరిణామాలు మొత్తం కేసీఆర్ సలహాలు సూచనల మేరకే జరిగాయన్న విమర్శలు ప్రజల్లో వస్తున్నాయి. దళిత ఓట్లను చీల్చడం ద్వారా గెలవచ్చన్న ఉద్దేశ్యంతో ఆయన మొదట బీఎస్పీలో చేర్పించారు.ఇప్పుడా ఆపాచిక పారకపోవడంతో ఏకంగా ఆయను తన పార్టీలో చేర్చుకొని టికెట్ ఇచ్చారన్న విమర్శలు హాట్‌టాపిక్‌గా మారాయి.

కులంపైనే విమర్శలే
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దళితుడైనా.. క్రమేనా వారి కుటుంభం క్రిస్టియన్‌లుగా మారారు. ఇప్పుడు ఆయన ఎస్సీ కాదు అనే విమర్శలు వస్తున్నాయి. ఎస్సీ గాకుండా ఎస్సీ నియోజకవర్గం నుండి ఎలా పోటీ చేస్తారన్న విమర్శలు వస్తున్నాయి. మును ముందు ఇంకా ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

పదవులు తప్ప ప్రజల సంక్షేమం పట్టించుకోని అరుణ

- నీకు రాజకీయ బిక్ష పెట్టింది నేనే
- కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యుసీ సభ్యులు, పార్లమెంట్ అభ్యర్థి వంశీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
రాజకీయ పదవుల కోసం పార్టీల జెండాలు మారుస్తూ ప్రజాసంక్షేమాన్ని ఏనాడు అరుణమ్మ పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యుసీ సభ్యులు మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నేను ఈరోజు పాత్రికేయులతో బాధను దిగమింగి బాధ్యతతో మాట్లాడుతున్నానని తెలిపారు. బిజెపి తరపున పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ లేవనెత్తిన రెండు అంశాలు నాలో బాధను, బాధ్యతను రెండు గుర్తు చేశాయని తెలిపారు. నాకు ఎమ్మెల్యే సీట్ పిచ్చి గెలిపించిన అని చెప్పిన డీకే అరుణమ్మకు నేనే రాజకీయ బిక్ష పెట్టానని తెలిపారు. ఎక్కడ పోటీ చేసిన ఓడిపోతా అన్న కాలంలోనే పొన్గల్ జడ్పిటిసి గా సీటు ఇప్పించి గెలిపించాలని తెలిపారు. నేను 2006 ఏఐసీసీ మెంబరును అయితే ఆమె 14 లో కాంగ్రెస్ పీసీసీ మెంబర్ అయిందని గుర్తు చేశారు. వయసులో పెద్దది అయినప్పటికీ రాజకీయంలో నాకన్నా జూనియర్ అని ఆయన తెలిపారు. ఎన్నికలు వచ్చినాయి అంటే పదవుల కోసం ఇప్పటివరకు కాంగ్రెస్ టిడిపి బీఎస్పీ ప్రస్తుతం బిజెపిలో ఉన్న ఆమె నా రాజకీయ గురించి మాట్లాడే అర్హత లేదని తెలిపారు. విద్యార్థి దశ నుండి నేటి వరకు ఒకే జెండా ఒకే పార్టీలో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే వ్యక్తిని నేను అంటూ ఆయన తెలిపారు. మూడు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికలలో బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలుగా ఉంటూ గద్వాలలో బీసీ బీజేపీ అభ్యర్థికి మోసం చేసి మక్తల్ తమ్ముడి కోసం తన పార్టీకే ద్రోహం చేసిన వ్యక్తి ఆమె అని ఆయన ఆరోపించారు. పుట్టిన గడ్డ నారాయణపేట మెట్టినింటి గడ్డ గద్వాలకు ఏనాడు అభివృద్ధి కోసం పనిచేయలేదని ఆయన అన్నారు. లోకల్ నాన్ లోకల్ అంటూ ఆమె మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.గుజరాత్ కు చెందిన నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్లో ఎందుకు పోటీ చేస్తున్నా రని మెదక్ జిల్లాకు చెందిన ఈటెల రాజేందర్ మల్కాజిగిరిలో ఎందుకు పోటీ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.భారత రాజ్యాంగం ప్రకారం ప్రజలకు సేవ చేసేందుకు ఎక్కడినుంచి అయినా పోటీ చేసే అవకాశం ఉన్న విషయం ఆమెకు తెలవదా అంటూ ఆయన ప్రశ్నించారు.ఎస్ నేను కల్వకుర్తి ప్రాంతానికి చెందిన వ్యక్తిని అయినా పార్టీ ఆదేశించింది మహబూబ్నగర్ బిడ్డగా ఇక్కడి నుండి పోటీలో నిలబడి గెలుస్తున్నానని తెలిపారు. వ్యక్తిగత విమర్శలు మాని ప్రజలకు ఏం చేస్తావో ముందు చెప్పాలని ఆయన నిడదీశారు.ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలు మానుకోకపోతే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతానని హెచ్చరించారు. ప్రతిరోజు మే 11వ తేదీ వరకు ప్రజాక్షేత్రంలో నీ చేసిన తప్పులను ఒక్కొక్కటిగా ప్రజలకు వివరిస్తానని ఆయన వెల్లడించారు.ఈ విలేకరుల సమావేశంలో పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్, పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్సర్, మీడియా సెల్ కన్వీనర్ సి జే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీతంకు ఘన సన్మానం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్
రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ నూతన చైర్మన్ గా నియమితులైన నగరిగారి ప్రీతం ను శనివారం హైదరాబాదులో జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం నాయకులు ఘనంగా సన్మానం చేశారు. చైర్మన్ కు పూలబొకే అందించి శాలువాలతో సత్కరించారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రీతం సేవలను గుర్తించి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. నూతన చైర్మన్ హయాంలో రాష్ట్రంలో దళిత వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రీతంను రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏర్పుల నాగరాజు, దేవరకద్ర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాములు, వార్డు సభ్యులు రామస్వామి, నాయకుడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి
భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ మండల పరిధిలోని దివిటిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శనివారం వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి . సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ పూలమాలేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో పాల్గొని కేవలం 23 ఏళ్ల వయసులో ఈ దేశం కోసం ప్రాణా లు అర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్. నేడు దేశాన్ని పాలిస్తున్న బిజెపి ఆర్.ఎస్.ఎస్ గానీ జాతీయో ద్యమంలో ఏనాడూ పాల్గొనలేదన్నారు. అటువంటి వారు దేశభక్తులు నేడు తామే అసలైన దేశభక్తులమని చెప్పుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశభక్తి ముసుగులో ప్రజలందరికీ భ్రమలు కల్పిస్తూ నిరంతరం జాతీయవాదం పేరుతో యువతను, విద్యార్థులను పక్కదోవ పట్టిస్తున్నవారన్నారు. దేశద్రోహులవుతారు కానీ దేశభక్తులెట్లా అవుతారు దేశం కోసం, దేశ ప్రజల అభివృద్ధి కోసం పాటు పడే వాళ్ల అసలైన దేశభక్తులా? ప్రశ్నించారు.
అటువంటి దేశభక్తులను దేశ ద్రోహులుగా చిత్రించి 'ఉపా' చట్టం పేరుతో సంవత్సరాల తరబడి జైల్లో మగ్గేలా చేయడమేనా దేశభక్తి అంటే గాంధీని చంపిన గాడ్సే కాదు దేశభక్తుడు. నేను జైల్లో ఉండేకంటే బయట ఉంటేనే హిందూ ముస్లింల మధ్య ఘర్షణలు పెట్టి వారి మధ్య ఐక్యతను చీల్చుతానని చెప్పి క్షమాభిక్ష పత్రం పెట్టుకుని బ్రిటీష్ వారి అడుగులకు మడుగులొత్తిన సావర్కర్ కాదు దేశభక్తుడు. క్షమించమని ఒక్క మాట అంటే చాలు నిన్ను విడిచిపెట్టేస్తామని అన్నారని తన తండ్రి చెబితే దానికంటే చావడం నయమని చెప్పి దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు నిజమైన దేశభక్తులు. అటువంటి దేశభక్తుల జీవితాల గురించి తెలుసుకుని వారి స్పూర్తితో నేటి యువత, విద్యార్థులు పోరా టాల్లోకి చేరుతూ బిజెపి పాలకుల నిగ్గు తేలుస్తు న్నారనే భయంతోనే వారి జీవిత చరిత్రలను పాఠ్యాం శాల నుండి తొలగించి ందన్నారు. జాతీ యోద్య మాన్ని ప్రజా ఉద్యమంగా మార్చిన జలియన్ వాలాబాగ్ ప్రాంతాన్ని తన పన్నెండేళ్ళ వయస్సులో సందర్శించాడు. ఇక్కడ జరిగిన పోలీసు దమనకాండలో అధికారిక లెక్కల ప్రకారం 379 మంది మరణానికి, 1200 మందికి పైగా క్షతగాత్రులవడానికి కారణమైన బ్రిటీష్ వారిని ఎలాగైనా ఈ దేశం నుండి తరిమికొట్టాలని బలంగా ఆనాడే అనుకున్నాడు నారు. 1928లో సైమన్ గోబ్యాక్ ఉద్యమంలో లాలా లజపతిరాయ్‌పై లాఠీ ఝుళిపించి ఆయన గుండె పోటుతో మరణిం చడానికి కారణమైన పోలీసు అధికారిని చంపాలనుకున్నాడని తెలిపారు. అందుకు ప్రయత్నించినప్పటికీ ఆ తరువాత వ్యక్తిగత హత్యలతో స్వాతంత్ర్యం సాధించలేమని ప్రజలను కూడగట్టి రాజ్యాధికారాన్ని కూలదోస్తేనే స్వాతంత్ర్యం వస్తుందని గ్రహించాడు.
అందుకుగాను నిజమైన విప్లవ శక్తులు ఎవరనే దానికోసం శోధించాడు. లెనిన్, మార్క్స్ రచనలను, మార్క్సిస్టు సాహిత్యాన్ని చదువుతూ రష్యా విప్లవాన్ని, ఫ్రెంచ్ విప్లవాన్ని అధ్యయనం చేస్తూ అతి చిన్న వయస్సులోనే పెట్టుబడిదారీ సమాజాన్ని దాని దోపిడీ పద్ధతులను పూర్తిగా తెలుసుకున్నాడు. వ్యవసాయ పొలాల్లో ఉన్న రైతులు, కర్మాగారాల్లో ఉన్న కార్మికులే అసలైన విప్లవ శక్తులని వారి దగ్గరకు మనం చేరుకోవాలని తన అనుచరులకు ఆదేశించాడు. 1926లో సుఖదేవ్, భగవతీ చరణ్, యశ్పాల్ తదితరులతో కలిసి 'నవ జవాన్ భారత్'ను స్థాపించారని గుర్తుచేశారు. దీనితో బహిరంగ సభలు, కరపత్రాలు, ప్రకటనల ద్వారా వారి అభిప్రాయాలను ప్రచారం చేశారని తెలిపారు. దీనితో పాటు అవకాశం దొరికినప్పుడల్లా జైళ్ళు, కోర్టులను సైతం ప్రచార సాధనాలుగా ఉపయోగించుకుని నిరంతరం ప్రజలను చైతన్యపరుచుకుంటూ వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి కేశవులు ప్రశాంత్ రాజ్ కుమార్ భానుప్రసాద్ సంజయ్ శశికుమార్ రమేష్ నరేష్ అరవింద్ గణేష్ శ్రీను గిరిచారి తదితరులు పాల్గొన్నారు

కవిత్వం

సూక్ష్మ ప్రపంచ టెలిస్కోప్
కనురెప్పల
మాటున నిఘావేసిన
స్థూల ప్రపంచం
విశ్వాంతరాళాల్ని
ఒడిలో లాలించే
హృదయ కావ్యం
తీరాలెరుగని సాగర ఘోష
అమృతం చిలికే భావోద్వేగం
దాని ఊపిరి
ప్రకృతి పులకింతల్ని శ్వాసించే
ప్రాణవాయువు
వేడుకల్ని
వేదనల్ని సమాదరించే
నిత్యాగ్నిహోత్రం

నిక్షిప్త భావనల్ని నిగ్గుదేల్చే
అవలోకనాసాధనం
వరాల జల్లుల్ని కురిపించే
ఏకాంత నేస్తం
మనసు అట్టడుగు పొరల్లో
జ్వలించే క్రాంతి రేఖ

విస్మయాల్ని
కౌగిలించే వినోదిని
కాలగమనాన్ని
కొలిచే చిత్రలేఖిని
విశ్వకల్లోలాల్ని విరహగీతంలా
ఆలపించే గానగంధర్వం
అధ్యయన శీలతకోప్రమాణం
అబద్ధాల నీలినీడలకు
ఆమడ దూరం
నిత్యం మననంలో
ఉప్పొంగే భావోద్వేగాలు
అంతరంగ తరంగాల
ఆహ్లాద ఆక్రోశ అభినివేశాలు
రాగద్వేషాల కఠినతమైన
మేధోచింతనల
సిద్ధాంత వ్యాఖ్యానాలు
విద్వేషాల విషపు కౌగిట్లో
ఊపిరాడని
దీనజనుల కోస్వాంతన
అక్షరాల ఉప్పెనలో
ఢంకా భజాయించే
దండోరా ఢమరుకం
(మార్చ్ 21 అంతర్జాతీయ కవితా దినోత్సవ నేపథ్యంలో)

కె. లక్షణ్ గౌడ్
లుంబిని మహబూబ్ నగర్
సెల్ :9794939509



కొనసాగుతున్న ఆధ్యాత్మిక ప్రవచనాలు

నవతెలంగాణ మాగనూర్
మాగనూరు మండలం నేరడగం గ్రామం లో శ్రీ సిద్ధలింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం మహా తపస్సులైన శ్రీ సిద్ధలింగేశ్వర మహాస్వాములవారి జాతర మహోత్సవ సందర్భంగా తేదీ 18-3-2024 - 27-3-2024 వరకు నిర్వహిస్తామని శ్రీ పంచమ సిద్ధ లింగ మహా స్వాముల తెలిపారు. సోమవారం నుండి నేటికి ఐదు రోజులు అయ్యిందన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీ పంచమసిద్ధ లింగ మహా స్వాములు, ప్రవచకరణ కుమార స్వామి, గ్రామ నాయకులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వనపర్తి

ఆదివారం | మార్చి 24, 2024 | www.navatelangana.com

ఉపాధి కూలిలకు కూలి రేట్లు పెంచాలి

- జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్ రాజు.



నవతెలంగాణ - ఆత్మకూరు

ఉపాధి హామీ కూలీలకు కూలి రేట్లు పెంచాలని ఉపాధి హామీ పని దినాలు పెంచాలని సీపీఐ(ఎం) ఆత్మకూరు మండల కార్యదర్శి ఎస్ రాజు అన్నారు. మండల పరిధిలోని మేడపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు కూలి రేట్లు పెంచాలని ఉపాధి హామి పని దినాలు పెంచాలన్నారు. ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు ఇవ్వాలని, ఎప్పటికప్పుడు ఉపాధి హామీ కూలీలు చెల్లింపులు జరగాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మేడపల్లి ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం ఉచిత కోచింగ్

నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ మైనార్టీ సంక్షేమ శాఖ హైదరాబాద్ సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ పరీక్షల కోసం మైనార్టీస్ అభ్యర్థులు ముస్లింలు ,క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు , బౌద్ధులు ,పారసీలకు ఉచిత కోచింగ్ అందించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ పద్మావతి ఆర్ ఐ సి కాజా బహుద్దీన్ తెలిపారు దరఖాస్తులను ఈనెల 15 నుంచి ఏప్రిల్ 12 వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తుల స్వీకరించబడతాయని ఏప్రిల్ 28న స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక ఉటుందని అర్జీదారులు ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలని కుటుంబ వార్షిక ఆదాయం 2 లక్షలకు మించి ఉండరాదని ఈ శిక్షణకు 100 సీట్ల లో 33.33% మహిళలకు వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించడం జరిగిందని మరిన్ని వివరాలకు 040 23236112 సంప్రదించాలని వారు తెలిపారు వెబ్సైట్ %ఒఒఒ.ఎతీవఱర్వశ్రీఖఅస్త్రఙఖ.ఎస్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% లో లాగిన్ అవ్వాలని వారు తెలిపారు

క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఆవరణంలో శనివారం పట్టణ ప్రజలు, గ్రామ ప్రజలకు, ఆరోగ్య సిబ్బందికి క్షయ వ్యాధిపై చంద్రశేఖర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 2025 సంవత్సరాని కల్ల టీబీ వ్యాధిని సంపూర్ణంగ అంతం చేయాలని దీనికి ప్రతి ఒక్కరు బాధ్యతతో సహకరించి టీబీని అంతం చేయాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు జ్వరం రాత్రిపూట చెమటలు పట్టడం స్వల్ప కాలంలో బరువు తగ్గడం, ఈ లక్షణాలు ఎవరికైనా ఉన్నచో వైద్యుడి సూచన మేరకు పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు మందులు వాడినట్లయితే ఈ వ్యాధి పూర్తిగా నయమవు తుంది అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య,డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, స్టాఫ్ నర్స్ విజయ లక్ష్మి, ఫార్మాసిస్టు కుమారి, 102 కురుమన్న ,ఆశ కార్యకర్త లు చెన్నమ్మ గోవిందమ్మ సరళ, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

రోగాలు తగ్గేంత వరకూ అందుబాటులో ఉండండి

- పరిశీలించిన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్
- హాజరైన డీఎంహెచ్ఓ జయచంద్ర మోహన్



నవతెలంగాణ - మదనాపురం

రోగులకు విష జ్వరాలు తగ్గేంత వరకు అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బందికి వనపర్తి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో గత కొన్ని వారాలుగా విష జ్వరాలు,కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగుల వివరాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్‌తో కలిసి శనివారం నాడు ఆరా తీశారు.హెల్త్ క్యాంపులకు నిర్వహించి ప్రతి ఒక్కరికీ తగ్గేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ మందులను పంపిణీ చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత కోసం పంచాయతీ కార్యద ర్శులు ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలన్నారు.రికార్డులు తప్పకుండా పాటించాలని,అవకతవకలు ఉందరాదన్నారు.అదేవిధంగా లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలింగ్‌బూత్ లను పరిశీలించారు.అన్ని వసతులతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నమ్మ వైద్యాధికారి డాక్టర్ భవానిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,ఆయా శాఖల అధికారులు,వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

అరుణ్ కుమార్‌కు డాక్టరేట్

నవతెలంగాణ - వీపనగండ్ల



మండల కేంద్రానికి చెందిన బత్తుల అరుణ్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీలో కో సూపర్వైజర్ ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాస్‌మూర్తి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు.బత్తులను అరుణ్ కుమార్ వీపనగండ్ల జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ప్రాథమిక విద్య వనపర్తి జిల్లా కేంద్రంలోని సాకేత హైస్కూల్లో పదవ తరగతి, సివి రామన్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, విజేత డిగ్రీ కళాశాలలో, డిగ్రీ మానియా యూనివర్సిటీలో పీజీ ఎం కం పాండిచ్చేరి యూనివర్సిటీలో ఎంబీఏ, పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీలో చదివారు. ఉస్మానియా యూనివర్సిటీలో కామర్స్ సబ్జెక్టులో కో సూపర్వైజర్ ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాసమూర్తి గైడ్ ద్వారా తీసి టైటిల్ అనే టాపిక్ లో ప్రిఫరెన్స్ ఎవల్యూషన్ ఆఫ్ పెన్షన్ పండు మేనేజర్స్ ఆఫ్ నేషనల్ పెన్షన్ సిస్టం ఇన్ ఇండియా ఏ కంపారిటివ్ స్టడీ అని అంశంపై పరిశోధన చేయడంతో పీహెచ్డీ డాక్టర్ పట్టా వచ్చిందని పేర్కొన్నారు. యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేయాలన్నది తన లక్ష్యమన్నారు.

కమలమ్మ,వెంకటేష్‌లకు ఉత్తమ అవార్డ్స్ అందజేత

నవతెలంగాణ - వీపనగండ్ల

జాతీయ టీబీ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం వీపనగండ్ల ప్రాథమిక వైద్య కేంద్రం లో పనిచేస్తున్న సూపర్వైజర్ కమలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్ టీబీ వ్యాధి గ్రస్తులకు ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా ఉత్తమ అవార్డులను జిల్లా అడిషనల్ డిఎంహెచ్ ఓ శ్రీనివాసులు, వనపర్తి పిఓ, డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

గొర్రెల దొంగతనానికి పాల్పడిన వ్యక్తులు అరెస్టు

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మండల పరిసర ప్రాంతాల్లో గొర్రెల దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను శనివారం పోలీసులు పట్టుకునీ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు జిల్లా నందికొట్కూరు ప్రాంతానికి చెందిన కావేటి శ్రీనివాసులు అనే వ్యక్తి పానుగల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన రామాంజి , ఎల్ల స్వామి వీరితోపాటు మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి మండలంలో అయ్యవారిపల్లి, రంగాపురం తదితర ప్రాంతాలలో గొర్రెల దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు, వారిని శనివారం పెబ్బేరు సంతలో పట్టుకొని వారి నుంచి 1,55,000 నగదు . బొలెరో వాహనాన్ని సిజ్ చేసినట్టు తెలిపారు. కాగా దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల్లో మరో ముగ్గురు పరారీలో ఉన్నారని తెలిపారు. పట్టుబడిన ముగ్గురిని వనపర్తి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.

అదనపు రేషన్ షాపుల కొరకు చిన్నారెడ్డికి వినతి

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేర్ పట్టణంలో అదనపు రేషన్ షాపుల కొరకు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కి వినతి పత్రం అందించామని అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు గంధం ఉత్తమ్ కుమార్ తెలిపారు. పెబ్బేరు పట్టణంలో రేషన్ షాపులు కేవలం మూడు మాత్రమే ఉన్నందువలన ప్రజలు ఇబ్బందులకు పడుతున్నారని అదనంగా రేషన్ షాపులను నియమించాలని చిన్నారెడ్డికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎందుకు చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్‌కు, ఎలక్షన్ కోడ్ అయిపోయిన వెంటనే వాటికి సంబంధించిన పని ప్రారంభించాలని చెప్పినట్లు తెలిపారు.

దంతనూరు గ్రామంలో విష జ్వరాలు



నవ తెలంగాణ - వనపర్తి రూరల్

మదనపూర్ మండలం దంతనూరు గ్రామంలో ప్రబలిన విషెజ్వరాలను నివారించేందుకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్వినందులాల్ పవర్ ఆదేశించారు. గత కొన్ని రోజులుగా దంతలూరు గ్రామంలో ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నందున జిల్లా కలెక్టర్ వెబ్ ఎ క్స్ మీటింగ్ నిర్వహించి జిల్లా వైద్యశాఖ రెవెన్యూ శాఖలకు పలు ఆదేశాలు జారీ చేశారు. అదనప కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ను దంతనూరు గ్రామాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆయన ఆదేశించారు. మెడికల్ క్యాంపు నిర్వహించి క్యాంపులో అవసరమైన వైద్య సిబ్బంది 24 గంటలు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆయన ఆదేశించారు. అవసరమైతే మరింత మంది వైద్య సిబ్బందిని పంపించే విధంగా చూడాలని ఆయన సూచించారు. ఇంటింటికి తిరిగి రోగుల నుండి రక్తనామునాలు సేకరించి టిహబ్ ల్యాబ్ కు పంపించాలని ఆయన ఆదేశించారు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం చేపట్టాలని పంచాయతీ రాజ్ అధికారిని ఆయన ఆదేశించారు .ఇళ్ల పైన టైర్లు పగిలిన కుండలు, కొబ్బరి చిప్పలు నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకో వాలని ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రజలకు పారి శుద్ధ్యం తాగునీరు కాచి తాగటం వంటి ముందస్తు చర్యలపై అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంజిత్ గంగ్వార్ దంతనూర్ వెళ్లి వైద్య శిబిరాన్ని సందర్శించి



రోగులతో మాట్లాడారు, రోగులకు మెరుగైన వైద్యం కొరకు డాక్టర్లతో మాట్లాడి తదుపరి చర్లపై కలెక్టర్కు నివేదిక సమర్పించారు. మార్చి 13వ తేదీన గ్రామంలో కొందరికి జ్వరాలు రావడంతో వైద్యశాఖ ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోగుల నుండి రక్త నమూనాలను సేకరించి లాక్కు పంపించి నివేదిక తెప్పించుకోవడం జరిగిందని, మలేరియా టైఫాయిడ్ లక్షణాలు ఉన్నట్లు నివేదిక వచ్చిందని ఆయన తెలిపారు .తాగు నీటిని సైతం పరీక్షలు చేయించడం జరిగిందని, రిపోర్టు సాధారణం వచ్చినట్లు నివేదికలు ఇచ్చారని ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాల నిరసన



వనపర్తి : దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలు వామపక్షాల పట్ల కక్షపూరితమైన చర్యలకు పాల్పడటం కేంద్ర ప్రభుత్వానికి సరికాదని వామపక్ష నాయకులు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) , సిపిఐ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య అధ్యక్షత వహించగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు, సిపిఐ నాయకులు రమేష్ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణిని తీవ్రంగా ఖండించారు. స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన ఈ డి, ఐ టి, సిబిఐలను తమ జేబు సంస్థలుగా బీజేపీ ప్రభుత్వం వాడుకుంటుందని విమర్శించారు.బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్న పట్టించుకోకుండా బీజేపీ ఏ తర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, తెలంగాణ ఎమ్మెల్సీ కవితలను అరెస్టుల పర్వం కొనసాగించిందని విమర్శించారు. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. ఇలాంటి నిరంకుశ విధానాలను తిప్పి కొట్టాలని ప్రతిపక్ష పార్టీలపై చేస్తున్న దాడులను నిరసించాలని అన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో అవినీతి నల్లధనాన్ని బిజెపికి వచ్చేందుకు దాడులు చేసి 6500 కోట్ల రూపాయలు దోచుకున్నదని ఈ వివరాలు ఎస్బిఐ ని బయట పెట్టమని సుప్రీంకోర్టు అడిగితే జూన్ నెల దాక వీలు కాదని బిజెపికి వంత పాడిందని ఘాటుగా విమర్శించారు. అలా చేయడం చట్ట విరుద్ధమన్నారు. దానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో సీపీఐ(ఎం) పార్టీ దరఖాస్తు చేసి ఎలక్టోల్లో బాండ్స్ వివరాలు బయట పెట్టించిందని అన్నారు. నూటికి 98 శాతం ఎలక్టోరల్ బాండ్స్ బిజెపికి కార్పొరేట్ సంస్థల నుండి 6500 కోట్లు ముట్టాయని ఎస్బిఐ పైన సిపిఎం కేసు వేసి రాబట్టిందని అవినీతి బిజెపి సొంతమన్నారు. అలాంటి పార్టీ దొంగే దొంగ అన్నట్టు అవినీతి మరకలతో నడుస్తున్న బిజెపి ఇండియా కూటమి పైన బలహీనం చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఆలోచించి బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం. రాజు, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు జి. బాలస్వామి, పరమేశ్వర చారి, గంధం గట్టయ్య, సాయి లీల, బిసన్న, ఎ . రమేష్, నందిమల్ల రాములు, మద్దిలేటి,త్యాగయ్య, సిపిఐ నాయకులు గోపాలకృష్ణ, మహేష్, విష్ణు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు ఉండొద్దు : అదనపు కలెక్టర్

వనపర్తి :వేసవి నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్లో గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యల పరిష్కారం సహా ఇతర అంశాలపై జడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి డీఆర్డీవో, డీపీవో శాఖలతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో చేతి పంపులు,బోరు బావులకు సంబంధించి ఏవైనా మరమ్మత్తులు చేసేది ఉంటే ఈ నెల 31వ తేదీలోగా వెంటనే పూర్తి చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రజలు తాగునీటి సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి,ఎంపీడీవో, ఎంపీవో, ఆర్ డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు అంటించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోనిపలు మండలాల్లో లేబర్ టర్నొట్(కూలీల హాజరు) తక్కువగా ఉందని, దాన్ని మెరుగు పరిచే దిశగా సిబ్బంది పని



చేయాలని చెప్పారు. ఏపీవోలు ఇతర సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి లేబర్ టర్నొట్ పెంచేవిధంగా పని చేయాలని చెప్పారు. వేసవి నేపథ్యంలో ప్రతి రోజు ఉదయం 7:30 గంటల కల్లా కూలీలు పనికి వచ్చి 11:30 గంటల కల్లా ముగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, అదనపు డీఆర్డీవో నాగేంద్ర, డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

1న ఆరోగ్య కేంద్రాల పారిశుద్ధ కార్మికుల సమ్మె



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పరిధిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కు సంబంధించిన ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాలు రేవల్లి, ఖిల్లా ఘనపూర్, ఆత్మకూర్, విపనగండ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న పారిశుద్ధ సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల కు 7 నెలల వేతనాలు అందడం లేదని దీనితో కార్మికులు నరకయాతన పడుతున్నారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి సురేష్ అన్నారు. పారిశుద్ధ భద్రత నిర్వహణ కోసం టెండలను దక్కించుకున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ గుత్తె దారు ప్రభుత్వ నిబంధలను తుంగలో తొక్కుతూ కార్మికుల కష్టార్జితం కాంట్రాక్టర్ జేబులోకి వెళ్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం నుంచి సకాలంలో బడ్జెట్ రాకపోయినా ఏజెన్సీ కాంట్రాక్టర్ చెల్లించాలన్నారు. ప్రభుత్వం చేసుకున్న ఏజెన్సీ అగ్రిమెంట్లో ఉన్న అర్థ సంవత్సరాలుగా వేతనాలు చెల్లించకుండా కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్మికుల పెండింగ్ వేతనాలు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పిఎఫ్ లలో ఏజెన్సీ అక్రమాలపై వైద్య శాఖ అధికారులకు జిల్లా కలెక్టరుకు విన్నవించిన సమస్య పరిష్కారం కావడం లేదని ఇదే సమస్యపై వైద్య విధాన పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కూడా కలిసి వినతి పత్రం సమర్పించి పది రోజులు గడుస్తున్న ఎలాంటి స్పందన లేదన్నారు. కావున గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆసుపత్రి కార్మికులు ఏప్రిల్ ఒకటి నుంచి సమ్మె చేయడానికి నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఆసుపత్రి కార్మికుల ఆకలి గోస చూసి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్య తీసుకొని ఈనెల 30 వరకు పెండింగ్ వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు అనంతరం వనపర్తి జనరల్ ఆస్పత్రి లో డిసిహెచ్ ఎస్ రాజకుమార్ కార్యాలయ వద్ద సిబ్బందికి డిమాండ్ నోటీసు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి మెడికల్ యూనియన్ నాయకులు గంధం శీను నరసింహ వేద సామాజిక ఆరోగ్య కేంద్రాల కార్మికులు నారాయణమ్మ వెంకటమ్మ పార్వతమ్మ నిరంజన్ అమ్మ లక్ష్మమ్మ సంగీత సత్తార్ సాయికృష్ణ మునిందర్ భీమయ్య బాలరాజు మైనుద్దీన్ సిద్ధు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని ఏటి గడ్డ శాఖాపూర్ గ్రామంలో గల ప్రగతి విద్యాలయం పాఠశాలలో నేడు విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు విద్యను బోధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ భీమ్ సాగర్ తెలిపారు. ప్రిన్సిపాల్ గా చందన, గణిత ఉపాధ్యాయులుగా హరిప్రియ వైష్ణవి గణపతిలు.. సైన్స్ టీచర్స్ గా గగనమని తేజశ్రీ శ్రీఆధ్యలు... ఇంగ్లీష్ టీచర్స్ గా శాన్విక అల్తాఫ్ అండ్ ప్రవళికలు వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము ఉపాధ్యాయులై తమ తోటి మిత్రులకు పాఠాలు బోధించడం మాకు చాలా సంతోషంగా ఉందని సమాజంలో గురువు యొక్క ప్రాముఖ్యత తమకు బోధపడిందని చాలా ఉద్వేగానికి గురవుతూ మాట్లాడారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా మంచి ప్రతిభ కనబరిచిన తేజశ్రీ నరేందర్ అండ్ హర్షితలకు ప్రథమ బహుమతిని పాఠశాల ప్రిన్సిపాల్ రిజో బాబు అందజేశారు. ద్వితీయ స్థానానికి ఎంపికైన దీపక్ వరుణ్ తేజ్ గౌడ్ అండ్ శిల్ప లకు కరాటే మాస్టర్ విజయ్ సర్ బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం అస్మత్ భాగ్యశ్రీ రాధ శివ లీల నాగరాజు విపిన్ , దీప్తి జ్యోతి రేవతి అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



వనపర్తిలో..

వనపర్తి : మల్లు స్వరాజ్యం, భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర శనివారం ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని వనపర్తి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి డాక్టర్ లక్ష్మి కుమారి, డాక్టర్ వైష్ణవి గారు భగవంతు. ప్రారంభించారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వ మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయి నిల, జిల్లా కార్యదర్శి లక్ష్మి జనజాల కవి రాధాకృష్ణ మాట్లాడారు. పేద ప్రజలకు కనీసం వైద్యం అందించాలని ఉద్దేశంతో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో హెల్తక్యాంపును ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు మలుసు రాజ్యం వారి స్ఫూర్తితో హెల్త్ క్యాంప్ పెట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు మెరుగైనవైద్యం అందించాలని ఉద్దేశంతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు జరిగిందని వారు వారు ఉన్నారు ఐద్వా మహిళా సంఘం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పాల్గొన్న ప్రజలు అభినందన తెలిపారు హెల్త్ క్యాంప్ లో వందమంది ప్రజలు పాల్గొన్నారు రోగలకు సంబంధించిన మెడిసిన్ తోపాటు సంబంధించిన రోగాలకు ఉచితంగానే చికిత్స చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంబంధించిన డాక్టర్లు లక్ష్మి కుమారి, లక్ష్మి కుమారి భగవంతుతిరుపతయ్య గౌడ్, వైద్య సిబ్బందులు తోపాటు మహిళా సంఘం నాయకురాలు కవిత వసంత మంజుల ఎస్సీ ఎస్టీ విజిలెన్సంధం నాగరాజు నెంబర్ తదితరులు పాల్గొన్నారు.

పానగల్: తెలంగాణ గిరిజన సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్ భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. మతోన్మాదం వ్యతిరేకంగా పోరాడాలని తెలంగాణ గిరిజన సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ అన్నారు. పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో భగత్ సింగ్ వర్ధంతి తెలంగాణ గిరిజన సంఘం ఐద్వా మహిళా సంఘం యువజన సంఘాల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ ,మాజీ సర్పంచ్ శాంతమ్మ ,ఐద్వ మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిట్టెమ్మ, యువజన సంఘం సోమ్లా నాయక్ ఉన్నారు.

వీపనగండ్ల:మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా భగత్సింగ్ 93వ వర్ధంతి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు భగత్ సింగ్ చిత్రపటానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆశయాల కోసం ముందుకు కొనసాగించాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాన్ని ఆలంబిస్తుందని నీకు విరుద్ధంగా బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నిరంజన్, భాస్కర్, వెంకటేష్, వెంకటయ్య, శ్రీకాంత్, లక్ష్మణ్, రాముడు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూర్:భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా నందిమల్ల ఎక్స్ రోడ్డు నుండి నందిమల్ల, మూలమళ్ళ ఆత్మకూరు,అమరచింత, ఆత్మకూరు కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహం వరకూ ర్యాలీ చేసి అనంతరం భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి వేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వెంకటేష్ ,రమేష్, ఆంజనేయులు విజయ్ ,. హనుమంతు, అమరచింత మండల కార్యదర్శి రాజన్న, జిల్లా కార్యదర్శి. ప్రసాద్ జిల్లా నాయకులు సి.రాజు,అరుణోదయ బృందం సత్తెం,గౌష్,గోవింద్, నరేందర్,ములింద,శరత్,సన్ని, రాజు, సామెల్, ప్రేమరత్నం, మాస్లామని,కుర్మన్న, పాల్గొన్నారు.

మదనాపురం :భారత జాతీయోద్యమంలో పాల్గొని 23 ఏళ్ల వయసులో దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ గొప్ప పోరాట యోధుడు అని ప్రజాసంఘాలు తెలిపారు.మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో శనివారం భగత్ సింగ్ వర్ధంతిని ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, డివైఎఫ్ఐ మండల నాయకులు చిరంజీవి,కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, ఆయా పార్టీల నాయకులు కోటకొండ చెన్నయ్య,జగదీష్,కురుమన్న, పరుషరాములు, మనివర్ధన్, మిషేక్, వెంకట్రాములు, బాలస్వామి ,శ్రీనివాసులు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో భగత్



ఆత్మకూరులో..

సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎఫ్ఐ రాఘవ పూలమాలేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి మాజీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజు మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో పాల్గొని కేవలం 23 ఏళ్ల వయసులో ఈ దేశం కోసం ప్రాణా లు అర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్. నేడు దేశాన్ని పాలిస్తున్న బిజెపి కానీ అది తొడుక్కున్న మతం ముసుగు ఆర్.ఎస్.ఎస్ గానీ జాతీయో ద్యమంలో ఏనాడూ పాల్గొనలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల నాయకులు రమేష్, బాను, ప్రణయ్, అశోక్, సాయి మణికంఠ రాకేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో స్వాతంత్ర సమరయోధులు రాజ్ గురు, భగత్ సింగ్ సుఖ్దేవ్ లో 93వ వర్ధంతిని టీజేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ , గిరి రాజా, చారి మండల దేవన నాయుడు, కావలి, బాలస్వామి నాయుడు గంధం నాగరాజు,బండలయ్య, బాలయ్య, పరమేశ్వర చారి, వెంకటస్వామి, కోనేంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి రూరల్‌లో..



విపనగండ్లలో..



పాన్గల్‌లో ..



మదనాపురంలో..



ఎన్నికల కోడ్‌కు ఫ్లాగ్ మార్చ్ : ఎస్పీ

నవ తెలంగాణ-కందనూలు

తెలంగాణలో 2024 పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులోకి ఉంది. కావున, ఎలక్షన్ కోడ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, ప్రజలు అందరూ ఓటింలో పాల్గొనే విధంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు మేము ఉన్నామని సెంట్రల్ బలగాలతో నాగర్‌కర్నూల్ పట్టణంలో డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ భారీ ఫ్లాగ్ మార్చ్‌నీ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ముఖ్య అతిగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పాల్గొన్నారు. అలాగే అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్, నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్య, నాగర్‌కర్నూల్ సర్కిల్‌కి చెందిన ఎస్‌ఐలు, కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బంది దాదాపుగా 200 మంది పాల్గొన్నారు.

రమేష్ కుటుంబానికి బీరం పరామర్శ

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం రామ్ నాయక్ తండాకి చెందిన దశరథం కుమారుడు రమేష్ శుక్రవారం మధ్యాహ్నం హైద్రాబాద్ బహదూర్ గూడెంలో కాంట్రాక్టు వర్క్ చేయిస్తుండగా బిల్డింగ్‌పై నుంచి క్రింద పడి మరణించారు. ఈ విషయం తెలిసి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శనివారం హైద్రాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లి రమేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

మల్లురవికి సన్మానం

అచ్చంపేట : నాగర్‌కర్నూల్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని శనివారం హైదరాబాదులో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. అధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మల్లురవిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మోపతయ్య, డీసీసీ ఉపాధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్, భరత్ కుమార్, తదితరులు ఉన్నారు.

మల్లు రవికి ఎంపీ టికెట్ ఇవ్వడంపై హర్షం

కోడేరు : నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ సీనియర్ నాయకులైన డాక్టర్ మల్లురవికి అధికారికంగా ప్రకటించడంపై మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగ కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకునమోని రాము యాదవ్ పాల్గొని సింగోటం లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు సంచార వైద్య సేవలు

తెలకపల్లి : వృద్ధులు సంచార వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి సి.రమేష్ రెడ్డి అన్నారు. శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు ఉచిత సంచర వాహన వైద్య సేవలను మండల పరిధిలోని పర్వతాపూర్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్ డి.కుమార్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

పరీక్ష కేంద్రం ఎమ్మార్వో తనిఖీ

ఉప్పునుంతల : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో కొనసాగుతున్న పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని శనివారం మండల రెవెన్యూ ఎమ్మార్వో శ్రీకాంత్ తనిఖీ చేశారు. విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగు నీరు, ఫస్ట్ ఎయిడ్ సిబ్బంది సౌకర్యాలు కల్పించి ప్రశాంతంగా పరీక్షలు కొనసాగేలా చూడాలని పలు సూచనలు చేశారు.

'విద్యార్థులు లక్ష్యసాధనలో ముందుకుసాగాలి'

తెలకపల్లి : విద్యార్థులు లక్ష్యసాధనలో ఇష్టంగా చదివి తమ కుటుంబాలకు, సమాజాభివృద్ధికి తమ తోడ్పాటును అందించాలని రిటైర్డ్ ఆర్జెడి డాక్టర్ ఏ శ్రీరాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శివగంగ ఫంక్షన్ హాల్లో కేకే.రెడ్డి పాఠశాల కల్చరల్ ఫేస్ట్ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పేరిని, కూచిపూడి, జానపద, బంజారా నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు కే.లక్ష్మారెడ్డి, కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులు కే.రఘురాంరెడ్డి, ప్రిన్సిపల్స్ డి.ప్రభాకర్, బాలు, ఉపాధ్యాయులు పాషా, కిషోర్ అనిత, విష్ణు, స్వరూప, భాగ్యలక్ష్మి, షైనీ, రాజ్, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జీపటీఈలో నరేష్ ప్రతిభ

ఉప్పునుంతల : మండలం రాయిచేడు గ్రామానికి చెందిన పేదింటి వ్యవసాయ రైతు కుటుంబ దంపతులు తోక్ల లింగమ్మ, వెంకటయ్య చిన్న కుమారుడు తోక్ల నరేష్ ఇటివల వెల్లువడిన జీఏటీఈ(గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్)-2024 ఫిజిక్స్ విభాగ పరీక్షలలో ఆల్ ఇండియా 1292 ర్యాంక్ సాధించి ఐఐఎస్‌సీ, ఐఐటీ, ఎన్ఐటీ(ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్స్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్స్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లలో ఎం.టెక్/ పీహెచ్‌డీ చేయ్యడానికి అర్హత సాదించాడు. గత సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలలో ఫిజిక్స్ స్టేట్ 8వ ర్యాంక్ సాధించి ప్రొఫెసర్ ఎం.ప్రసాద్ ఆద్వర్యంలో పరిశోధనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తోటి స్కాలర్స్ స్నేహితులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నరేష్ కు అభినందనలు తెలిపారు.

పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు

పెద్దకొత్తపల్లి : పార్లమెంట్ ఎన్నికలలో నాగర్‌కర్నూలు జిల్లా పార్లమెంట్ అభ్యర్థి మల్లురవికి టికెట్ ఇచ్చినందుకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ కార్యవర్గ సభ్యులు జగదీశ్వరుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్యలు శనివారం సింగోటంలోని శ్రీ సింగోటం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టారు. కార్యక్రమంలో పానగల్ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కొల్లాపూర్ అధ్యక్షులు పరశురాం, కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు కాంతారావు, వెంకట్ రెడ్డి, కోడేరు మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, తాలూకాలోని గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

8 లీటర్ల నాటు సారా పట్టివేత

- బైకు స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ సిబ్బంది

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, కొల్లాపూర్ ఎక్సైజ్ సిబ్బంది శనివారం సర్చింగ్ చేస్తుండగా చంద్రబండ తండాకు చెందిన ఒక వ్యక్తి హీరో హోండా బైకు టీఎస్ 31, 0579 నెంబర్‌పై రహస్యంగా నాటు సారాన్ని తీసుకెళ్తుండగా అనుమానాస్పద చెక్ చేయగా బైకులో 8 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నాటు సారాతో పాటు బైకును స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి తెలిపారు. ఈ దాడులలో జిల్లా ట్రాన్సఫోర్ట్ సీఐ కళ్యాణ్, సిబ్బంది, కొల్లాపూర్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండాల బ్రహ్మోత్సవాల హుండీ రూ.2.54వేలు

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగే శ్వర స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఆలయ అధికారు లు, పూజారుల ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. ఈనెల 6 నుండి 23 వరకు నిర్వహించిన బ్రహ్మోత్సవాల హుండీ రూ.2లక్షల 54 వేల 900లు ఆదాయం వచ్చినట్లు దేవాలయ శాఖ ఇన్‌స్పెక్టర్ వీణాదరి, వేంకటేశ్వరమ్మ, ఈఓ ప్రసాద్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు బాలస్వామి శర్మ, కృష్ణయ్య శర్మ, శివ, సంతోష్, నరహరి, సురేష్, నాయకులు పర్వత్ రెడ్డి, అంజయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మలమహానాడు రాష్ట్ర కార్యదర్శిగా చింత సత్తి

నవతెలంగాణ-తాడూర్

మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శిగా చింత సత్తి శనివారం హైదరాబాద్ ఘట్కేసర్ అంబేద్కర్ భవనంలో మాల మహానాడు రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండల కేంద్రానికి చెందిన చింత సత్తిని రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి కట్టబెట్టినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతి అభివృద్ధి చెందడం కోసం నిరంతరం కృషి చేస్తానని మాల జాతి ఎదగడమే నా ధ్యేయమన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | మార్చి 24, 2024 | www.navatelangana.com

హత్య కేసును ఛేదించిన పోలీసులు : ఎస్పీ



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా పాలమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 13న ఒక మహిళ హత్యకు గురైన సంఘటనకు సంబంధించి మిస్టరీని చేదించిన పోలీసులు హత్యకు సంబంధించిన వివరాలు శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మీడియాకు వెల్లడించారు. తెల్కపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన గౌని లలిత(40) భర్త మరణించడంతో ఒంటరిగా ఉంటుంది. లింగాల మండలం కౌసలికుంట గ్రామానికి చెందిన బుట్టా శివుడు ఆమెతో పరిచయం ఉండేది. ఆ మహిళను కళ్ళు తాగి బల్మూరు మండలం మైలారం గ్రామ శివారు వ్యవసాయ పొలంలోకి తన ఆటోలో తీసుకెళ్లాడు. అక్కడ బీరు తాగించాడు. తాగిన మైకంలో ఉన్న మహిళను అదే సీసాతో తలపై బలంగా కొట్టి బండరాయితో అంతమందించాడు. అనంతరం ఒంటిపై ఉన్న బంగారం, వెండి, సెల్‌ఫోను తీసుకొని అక్కడి నుండి పరారయ్యాడు. ఘటన స్థలానికి చేరుకున్న డీఎస్పీ శ్రీనివాస్ దర్యాప్తు చేయగా సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడు పుట్టా శివుడు అని తేలింది. నిందితుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్యకు సంబంధించిన నిందితుడిని గుర్తించడంలో ప్రధాన పాత్ర పోషించిన పోలీసు సిబ్బంది, అధికారులను ఎస్పీ అభినందించారు.

క్షయ వ్యాధి నివారణకు అవగాహనే ముఖ్యం

- జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



నవ తెలంగాణ-కందనూలు

మార్చి 24 ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రపంచ టీబీ నియంత్రణా కార్యక్రమంపై కలెక్టరేట్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ భారత ప్రభుత్వం 2025 నాటికి మన దేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చడానికి లక్ష్యంగా పెట్టుకున్నాదన్నారు. మన ప్రాంతంలో క్షయ లక్షణాలు ఎవరికైనా ఉంటే వారికి ప్రభుత్వ ఆస్పత్రికి పంపించాలన్నారు. క్షయ వ్యాధికి అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో ఉచిత పరీక్షలూ, నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని, సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా మాత్రమే క్షయని నియంత్రించడం వీలవుతుందన్నారు. లైన్ డిపార్ట్‌మెంట్స్ అధికారులు, సిబ్బంది బాధ్యత తీసుకుంటేనే క్షయ నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. జిల్లాలోని సాధారణ ప్రజలకు క్షయవ్యాధి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లైన్ డిపార్ట్‌మెంట్స్ అధికారులకు ప్రపంచ క్షయ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఇంఛార్జి డీఎంహెచ్ఓ డా.రవికుమార్ వివరించారు. ముఖ్యంగా రెండు వారాలకు మించి ఎడతెరపి లేని దగ్గు, సాయంత్రం వేళ జ్వరం రావడం, చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, తెమడలో రక్తం పడటం, బరువు తగ్గిపోవటం, ఛాతీలో నొప్పీ లాంటివి ప్రధానమైన లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన



బిజినేపల్లి : ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం మండల పరిధిలోని వెల్గొండలో ఇంఛార్జి డీఎంహెచ్ఓలో ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్ ఆధ్వర్యంలో క్షయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ మెడికల్ కాలేజ్ మొదటి విద్యార్థులకు, గ్రామంలోని యువతకు ప్రపంచ క్షయ వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో డా.శివ, డా.వెంకటరమణ, జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణ అధికారులు కేశవులు, శ్రీనివాసులు, నర్సింహ, నాగయ్య, శ్రీనివాసులు, రాజ్‌కుమార్, సత్యరెడ్డి, జ్యోతి, బాలమ్మ, విజయలక్ష్మి, ప్రభుత్వ మెడికల్ కళాశాల మొదటి సంవత్సర విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు.

పోషకాహార లోపంతో ఎవ్వరూ బాధపడకూడదు

- అడిషనల్ కలెక్టర్

జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం జాతీయ పోషణ అభియాన్‌లో భాగంగా మార్చి 9 నుండి 23 వరకు నిర్వహించిన పోషణ పక్షం-2024 ముగింపుకు ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్ట ర్(లోకల్ బాడీస్) కుమార్ దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్కరు కూడా పోషకాహార లోపంతో బాధపడకూడదని, అందుకు జిల్లా అధికారులంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. రాష్ట్రీయ పోషణ్ పక్వాడ-2024లో మన జిల్లాను గ్రీన్ జోన్‌లో ఉండేలా అధికారులంతా కలిసి పనిచే యాలన్నారు. మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి కే.రాజేశ్వరి మాట్లాడుతూ పోషణ పక్షం -2024లో భాగంగా పోషణ్ కార్యక్రమం ద్వారా బాల్య ఆరంభ విద్య కొరకు ఫ్రంట్ లైన్ కార్యకర్తలను నిమగ్నంచేసినట్లు, తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ బాల్య ఆరంభ విద్యపై దృష్టి కేంద్రీకరించి గృహాలను సందర్శించ్లి, ఆట ఆధారిత అభ్యసనాన్ని ప్రోత్సహించామన్నారు. గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పించి,తల్లిపాలపై అవగాహన కల్పించామన్నారు. అధికారులందరూ పోషణ లోపం ఏ ఊరిలోను కని పించకుండా ఉండడానికి నా వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో డీపీఓ కృష్ణ, డీఐఓ రవికుమార్, డీఆర్‌డీఓ ఏపీడీ లక్ష్మీనారాయణ, పోషణ్ అభియాన్ డిస్టిక్ కో-ఆర్డినేటర్ విజ్ఞాన్, జిల్లా అధికారులు, సీడీపీఓలు, సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



నవ తెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాగడాల ప్రదర్శన నిర్వహించి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, డీవైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి అశోక్, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, కేవీపీఎస్ జిల్లా కాంగ్రెస్ అంతటి కాశన్న, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్‌లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతిని శనివారం అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షులు మారడు శివశంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారేడు శివ శంకర్, బిజ్జ శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు తన్నీరు నరసింహ, కేశముల శివకృష్ణ, దేశమౌని ఆంజనేయులు, చిన్నపాగ శ్రీనివాసులు, బండి లక్ష్మీపతి, బాలపేరు, బండి శ్రీను, సురేష్, రవి, పాల్గొన్నారు.

అచ్చంపేట : ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతిని ఎండి.సయ్యద్ అధ్యక్షతన చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.మల్లేష్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు సమీర్, మణికంఠ, మహిళా నాయకురాలు ప్రణీత, భవాని, సంధ్య, పాల్గొన్నారు.

ఉప్పునుంతల : బ్రిటిష్ వలస వాదుల గుండెల్లో సింహస్వప్నం, స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన యువకిశోరం సర్దార్ షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతిని శనివారం రాయిచెడు, కంసానిపల్లిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ సెక్రటరీ గొడుగు వెంకటయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజు, ఇంజమూరి నిరంజన్, పెద్దలు రేనయ్య, యువకులు పాల్గొన్నారు.



తెలకపల్లి : స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన యువ కిశోరం, దేశభక్తుడు భగత్ సింగ్ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నందిపేట భాస్కర్ అన్నారు. శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతిని మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు నరేష్, శివ, సీఐటీయూ జిల్లా మండల నాయకులు ఏం.విజయ్ గౌడ్, మహేష్, గ్రామపంచాయతీ కార్మికులు లక్ష్మయ్య, బాబు, బక్కయ్య, హమాలి యూనియన్ తిరుపతయ్య, బాలస్వామి, బాలయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో వడ్డె గుడిసెల్లో వ్యవసాయ కార్మిక సంఘం స్థానిక కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పి.నరసింహ, డీవైఎఫ్ఐ నాయకులు వి.రవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దేగ శివుడు, స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు రేణుక, సంజన్న, భారతి పాల్గొన్నారు.

తాడూర్ : స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన యువ కిశోరం భగత్ సింగ్ 93వ వర్ధంతిని శనివారం మండల కేంద్రం బస్టాండ్ దగ్గర డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, డీలర్ చంద్రయ్య, డీవైఎఫ్ఐ పరశురాం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కే.కాశన్న, బాలమషయ్య లక్ష్మణ్, రాములు, కృష్ణయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.శివవర్మ, ఆవాజ్ జిల్లా నాయకులు సలీం, కేవీపీఎస్ జిల్లా నాయకులు రాజు, జల్లాపురం సురేందర్, సత్తిరెడ్డి, బాలయ్య, శివశంకర్, రాజేష్, రామకృష్ణ, నరసింహ, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ : బ్రిటిష్ వలస వాదుల గుండెల్లో సింహస్వప్నం, స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన యువకిశోరం సర్దార్ షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ శనివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఎస్టీ హాస్టల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థులు శేఖర్, శివ, బాను, రవీందర్, కృష్ణ, చిన్న పాల్గొన్నారు. అలాగే శనివారం బీఆర్ఎస్వీ, ఎస్ఎస్‌యూ కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతిని కొల్లాపూర్ గిరిజన హాస్టల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్, స్వేరో స్టూడెంట్ యూనియన్ పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు బి.దాస్, సాయికిరణ్, యశ్వంత్ పాల్గొన్నారు.

బిజినేపల్లి : ప్రాథమికోన్నత పాఠశాల గుడ్లనర్వలో శనివారం దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలకు తృణప్రాయంగా ఇచ్చిన అమరవీరులను తలుచుకునే దినోత్సవం షాయిద్ దివాసును నిర్వహించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్‌లను స్మరిస్తూ వాళ్లకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంజ భాస్కర్ రెడ్డి, ఆర్‌బీఎస్‌కే పాలెం డాక్టర్ అక్బర్, ఉపాధ్యాయులు సుధారాణి, పచ్చిపాల సుబ్బయ్య, పాల్గొన్నారు.

బల్మూరు : భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు దేశ స్వతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుల 93వ వర్ధంతిని మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహమూద్, కార్యదర్శి మహేష్, అంజి, మహేష్, సురేష్, బాబర్, మధు, భాస్కర్, నితీష్, శంకర్ నాయక్ లాల్, మహమ్మద్, ఉన్నారు.

వంగూరు : కేంద్రంలో బ్రిటిష్ వలస పాలకులు చేస్తున్న దుర్మార్గాలను సహించలేని యువకిశోరం సర్దార్ భగత్ సింగ్ 93వ వర్ధంతిని మండల కేంద్రంతో పాటు సర్వారెడ్డిపల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శివరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి, పిట్టల రమేష్, యాదయ్య వెంకటయ్య, బాలనారి, శ్రీనయ్య రవి, లక్ష్మయ్య జనార్ధన్, లక్ష్మమ్మ, అంకమ్మ, శ్రీను, రాములు, పర్వతాలు, బాలయ్య పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : స్వతంత్ర సంగ్రామ దిశను మార్చిన యువ కెరటం సర్దార్ షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు, ఎల్ల గౌడ, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు తరుణ్, లక్ష్మయ్య శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ



కందనూలు : వామపక్ష పార్టీల జాతీయ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర శనివారం వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల నరసింహ, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు. దేశంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల ఐక్యత ను బలహీనపడటం కోసమే ఆమ్ ఆద్మీ పార్టీ, చీఫ్ అధ్యక్షులు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయించారని వారు విమర్శించారు. ధైర్యం ఉంటే ప్రతి పక్షాలను రాజకీయంగా ఎదుర్కోలేని ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల మీద ప్రాంతీయ పార్టీ నాయకుల మీద కక్ష సాధింపు చర్యలు చేపట్టడం లోకసభ ఎన్ని కల సమయంలో తన అత్యర్థులైన ప్రధాన పార్టీలను ఈడీసీబీఐ వంటి సంస్థల చేత భయభ్రాంతులను కలిగించడం తప్ప వేరే ఏం చేయలేక అరెస్టులు చేయించడం సిగ్గుమాలిన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, లేనిచో రానున్న లోక్‌సభ ఎన్నికలలో కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడమే ప్రతిపక్షాల పనిగా పెట్టుకుంటామన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్ జీ, కె.కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తన్నీరు నరసింహ, జిల్లా కౌన్సిల్ నెంబర్ మారేడు శివశంకర్, నాగర్‌కర్నూల్ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య, సీపీఐ(ఎం) కార్యవర్గ సభ్యురాలు కందికొండ గీత, జిల్లా నాయకులు జి.అశోక్, రామయ్య సీపీఐ జిల్లా నాయకులు పి కృష్ణాజి, వి, రవీందర్, బండి లక్ష్మీపతి, బి.శ్రీనివాసులు, సిపిఐ నాయకులు కందూరు కేశవులు, చిన్నపాక శ్రీనివాసులు, సురేష్, బండి శ్రీను, సిపిఐ టౌన్ నాగర్‌కర్నూల్ శాఖ కార్యదర్శి కపిలవాయి గోపి చారి, టౌన్ సహాయ కార్యదర్శులు కొత్త రామస్వామి, కోత్రా శేఖరు, బాలపీరు, సీపీఐ(ఎం) నాయకులు నరేందర్ రెడ్డి, తారాసింగు, మధు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి : సీఐటీయూ

కొల్లాపూర్ : అక్రమంగా తొలగించిన అంగన్వాడీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ శనివారం కొల్లాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్లు భారతి, సుగుణను అక్రమంగా విధుల నుండి తొలగించారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ మాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీపీవో జమీల్ కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసీడీఎస్ అధికారుల ఆదేశాల మేరకు ఇప్పటివరకు అన్ని పనులు తప్పకుండా నిర్వహిస్తున్నప్పటికీ జీవో 14 ఆధారం చేసుకుని వెంటవెంటనే మూడు మెమోలు ఇచ్చి వీరి పని సక్రమంగా లేదని చెబుతూ ఎటువంటి ఆధారం లేకుండా అక్రమంగా తొలగించారన్నారు. ఎటువంటి విచారణ లేకుండా రాజకీయ కక్షలతో వీళ్లను తొలగించడం దుర్మార్గమన్నారు. కొల్లాపూర్ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కృష్ణారావు జోక్యం చేసుకొని వారిని వెంటనే



విధుల్లోకి తీసుకునే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ నాయకుల వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్. అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు సాయిలీల, నిర్మల, లక్ష్మి, హుస్సేన్ అమ్మ ఈశ్వరమ్మ, సులోచన, వెంకటమ్మ, గోవిందమ్మ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వసతులు కరువు : ఎస్ఎఫ్ఐ

కోడేరు : మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులు భోజనం చేశాక రాత్రి 10 గంటల సమయంలో ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురై ఆస్పత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వి.రాజేష్ ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి సందర్శించారు. మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గర్ల్స్ హాస్టల్‌లో



విద్యార్థులకు సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో వారికి సరైన వసతులు కల్పించకుండా అలాగే నాణ్యతలేని భోజనం పెట్టడంతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురై విద్య మీద దృష్టి పెట్టడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు గర్ల్స్ హాస్టల్‌ని సందర్శించి విద్యార్థులకు సరైన వసతులు కల్పించేలా ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.

వైద్యుల నిర్లక్ష్యానికి బాలింత మృతి

అచ్చంపేట : అమ్రాబాద్ మండలం మన్ననూర్‌కు చెందిన మేడమోని కల్పన(29) అనే గర్భిణీ ప్రసవం కోసం శుక్రవారం కుటుంబ సభ్యులు అచ్చంపేట ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్ తన ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా ప్రభుత్వాస్పత్రికి వచ్చిందనే అక్కసుతో ప్రసవం చేయకుండా నిరాకరించిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. భార్య ఆవేదన చూసి భర్త ఆంజనేయులు ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆపరేషన్ చేశారు. మగబిడ్డకు జన్మనిచ్చింది. తీవ్ర రక్తస్రావానికి గురి కావడంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం. అక్కడ కూడా వైద్యం అందకపోవడంతో హైదరాబాద్ తరలిస్తుండడంతో కల్పన మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. సంబంధించిన డాక్టరు బాధిత కుటుంబాలతో చర్చించి, విషయం బహిర్గతం కాకూడదని జాగ్రత్తలు తీసుకుంటున్నారని సమాచారం.

ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

అచ్చంపేట : అటవీ ప్రాంతంలోని దోమలపెంట గ్రామ శివారు జీపీ కంపెనీ పరిసరాలలో గత వారం రోజులుగా ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయి. శుక్రవారం రాత్రి కంపెనీలో పని చేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిపై ఎలుగుబంటి దాడి చేసింది. సంఘటనను గుర్తించిన స్థానికులు తోటి కూలీలు ఎలుగుబంటిని తరిమేశారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని సున్నిపెంట ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి 30పైగా కుట్లు వేసి వైద్యం అందించినట్లు తెలిసింది.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

బల్మూరు : మండల పరిధిలోని కొండనాగుల ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక అధ్యాపక బృందం ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీని నిర్వహించి మానవహారాన్ని పాటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిగి రవి, విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి ఎంపీపీ

వెల్దండ : మండల ఎంపీపీ విజయ జైపాల్ నాయక్ శనివారం కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీపీ జయ ప్రకాష్, జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపీపీ విజయ జైపాల్ నాయక్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ , మాజీ సర్పంచ్ వెంకటమ్మ, కాంగ్రెస్ నాయకులు సురేందర్‌రెడ్డి, రామ్ కోటి, నిజం పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో వడ్డెర కాలనీకి చెందిన వడ్డే వల్లేపు స్వామికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.16,200 చెక్కును మాజీ 14వ వార్డ్ మెంబర్ కొమ్మిరే రాధ, కె.రామ లక్ష్మణ్, వల్లెపు రమేష్, వల్లెపు వెంకటేష్ అందజేశారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు .

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
ఆదివారం | మార్చి 24, 2024 | www.navatelangana.com

పౌర హక్కుల ,వ్యవసాయ చట్టాలపై అవగాహన



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నారాయణపేట మండల పరిధిలోని అప్పం పల్లి, అప్పిరెడ్డి పల్లి గ్రామాలలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ హాజరై మాట్లాడుతు భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల గురించి, వ్యవసాయ చట్టాల గురించి వివరించారు. చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే.లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతు పౌరులు రూ.3 లక్షల సంవత్సరదాయం కంటే తక్కువ ఉన్నవారు మహిళలు మొదలైన వారికి ఉచితంగా న్యాయ సలహాలు, న్యాయ సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎల్లవేళల మీ యొక్క న్యాయపరమైన సందేహాలు సలహాలు పొందడానికై కొత్తగా టోల్ ఫ్రీ నెంబర్ 15100 నంబరు అందు బాటులోకి వచ్చిందని అన్నారు.దానిని ప్రతి ఒక్కరు వినియో గించుకోగలరని తెలిపారు. అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి మాట్లాడుతు రైతులు తమ పొలాలని మట్టి పరీక్షలు చేయించుకుని ఆయా పంటలు వేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ రైతులు, దళారీలు వచ్చి గ్రామాల్లో అమ్మే విత్తనాలు కొనకుండా లైసెన్సు పొందిన షాపుల్లో మాత్రమే ఆయా క్రిమిసంహారక మందులు, విత్తనాలు కొని మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మరియు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయవంతమైన రక్తదాన శిబిరం

నారాయణపేట టౌన్ :నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో షాహిద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం రక్తదాన శిబిరం ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అంతకుముందు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి ప్రజల గుండెల్లో ఆరని జ్యోతులుగ వెలిగించిన భగత్ సింగ్ ,రాజుగురు, సుఖ్ దేవ్ ల ఆసియా సాధన కోసం ప్రతి ఒక్కరం కొనసాగిద్దామన్నారు. అనంతరం యువకులు రక్తదానం చేశారు . ఈసందర్భంగా సిపియం జిల్లా కార్యదర్శి జి. వెంకట్రామ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రంకోసం ప్రాణాలు త్యాగాలు చేసిన ,నేటి సమాజం మరియు పాలకులు వారి త్యాగాలను మరిచిపోతున్నారు. పాఠ్య పుస్తకాలనుండి మహనీ యుల చరిత్రను తొలగిస్తూ వాస్తవాలను వక్రీకరిస్తూ కనుమరుగు చేస్తున్నారు.పాలకులు. కులాలు మాతాలు వ్యక్తిగతం కానీ వాటిని నిస్సిగ్గుగా వాడుకొని పదవులను అనుభవిస్తున్న నాయకులకు కొదవలేదు నేడు. రాజ్యాంగ మూల సూత్రరాలైన లౌకిక తత్వం అంటరాని పదం అయ్యింది. సామ్యవాదం సిగ్గుపడేలా దేశ సంపద పోగుపడుతున్నది.1%జనాభ చేతిలో 40%సంపద ఉన్నది. దేశంలో జానాభా విపరీతంగా పెరిగిపోతున్నది ఇది చాలాదన్నట్లు సి ఏ ఏ ను అమలు చేస్తూ ఇతర దేశాల్లో ఉన్న జనాభా ను మన దేశంలోకి ఆహ్వానిస్తున్నారు తమ ఓటు బ్యాంకు పెంచుకునేందుకు. అవినీతిని చట్టబద్ధం చేశారు.నీకు కాంట్రాక్టు నాకు ఫండ్ అంటూ దేశాన్నే ముంచేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు భీమయ్య గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీపీఐ(ఎం) మండలకార్యాదర్శి గోపాల్, మహేష్, జోషి, శివ కుమార్, ప్రకాష్, హన్మంతు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మోహన్, డివైఎఫ్ఐ మండలకార్యదర్శి అరుణ్, హన్మంతు, భీంశప్ప, గోవిందు, అంజప్ప తదితరులుపాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ సమావేశం



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ. రవికుమార్ అధ్యక్షతన బూత్ లెవెల్ ఏజెంట్ సమావేశం నిర్వహించారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బూత్ లెవెల్ లో అనుసరించాల్సినటువంటి విధివిధానాలపై సమగ్రంగా శిక్షణ , ఇట్టి శిక్షణ కార్యక్రమంలో భాగంగా మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రాహుల్ మరియు శిక్షకులు హర్షవర్ధన్ సమన్వయంతో ట్రైనింగ్ జరిగింది. శిక్షణ సమావేశంలో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇరవైమూడు బూత్‌లను ఏర్పాటు చేవామన్నారు. లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు , పాల్గొన్న నాయకులు బోయ వెంకటేష్, గుంతలు రవికుమార్ , కల్లూరి గోవర్ధన్ , వెంకట్ రాములు, మిస్కిన్ నాగరాజు, అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, అసముద్దీన్, మహమ్మద్ రఫ్, బోయ నరసింహ, ఈసారి రమేష్, రత్నకుమార్, దాసరి నరసింహ, గార్లపల్లి అశోక్, బహదూర్, వడ్డే బాలరాజ్ , రంజాన్ , వాకిటి భాస్కర్, నరేష్ , ప్రవీణ్, బాలస్వామి ,శ్రీరామ్ ,నరసింహ, శ్రీనివాసులు ,వెంకటేష్, పి.రవి ,లక్ష్మన్న ,రాములు, . తదితరులు పాల్గొన్నారు

పది విద్యార్థులకు మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని యువక మండలి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థి, విద్యార్థులకు నాలుగో రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా ఎస్సై మురళి పాల్గొన్నారు. ఎస్సై మురళి మాట్లాడుతూ ఎగ్జామ్ సెంటర్ కు గంట ముందు వచ్చి సెంటర్ ఆవరణలో మీ హాల్ టికెట్ నెంబరు చూసుకొని విద్యార్థి విద్యార్థినిలు, పరీక్షలు ఏలాంటి భయం లేకుండా రాయాలని పలు సూచనలు చేశారు. మరికల్ యువకమండలి కార్యాలయము వద్ద 10 తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై మురళి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువకమండలి అధ్యక్షులు రవి కిరణ్, కుసూరు రవికుమార్, రాఘవేందర్, యువక మండలి కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు, విద్యార్థినిలు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కోటకొండలో విద్యుత్ అంతరాయం

నారాయణపేట టౌన్ : నారాయణపేట మండలం కోటకోండ గ్రామంలో ఉన్న ఉపవిద్యుత్ కేంద్రంలో నేటి ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు బండగోండ, బోమన్ పాడ్ మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు కోటకొండ మరియు తిర్మాలాపూర్ ఫీడర్ల తీగలవెంబడి ఉన్న చేట్ల కోమ్మలను తోలగించే పని ఉన్నందున విద్యుత్ అంతరాయం ఉంటుందని గ్రామీణ ఏ ఈ సాయినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో శనివారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

పది పరీక్ష కేంద్ర్రాలను కలెక్టర్ తనిఖీ



నారాయణపేట టౌన్:మద్దూరు మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.గీతాంజలి హైస్కూల్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్ష రాస్తున్న విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు.శనివారం నాటి గణిత పరీక్షకు ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యాడని ఆ కేంద్ర సి.ఎస్ కలెక్టర్‌కు తెలిపారు.పరీ క్షా కేంద్రంపై ఫిర్యాదులు వస్తున్నాయని, పరీక్షలను పగడ్బందీ గా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.సెట్ -1, సెట్ -2 పేపర్ల వినియోగ%శీ%, స్టాఫ్ డ్యూటీ అలాట్‌మెంట్ ఎవరు చేస్తున్నారని అక్కడి సి.ఎస్‌ను కలెక్టర్ ప్రశ్నించగా,ఏ రోజుకు ఆరోజు డీఈఓ కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం స్టాఫ్ డ్యూటీని పరీక్షకు అరగంట ముందు డిప్ ద్వారా అలాట్ చేస్తున్నామని సిఎస్ కలెక్టర్‌కు వివరించారు. కేంద్రంలో సీ సీ కెమెరాల పనితీరును పరిశీలి ంచిన కలెక్టర్ పరీక్షలు ముగిసే వరకు కేంద్రంలో రెగ్యులర్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్ కు సూచించారు. కలెక్టర్ వెంట డీఈవో అబ్దుల్ ఘని, మద్దూర్ ఎంపీడీవో జయ రాములు ఉన్నారు.

భగత్ సింగ్‌కు ఘన నివాళులు



నారాయణపేట టౌన్‌లో..

నవతెలంగాణ : నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతు అతి చిన్న వయసులో 1931 మార్చి 23న భగత్ సింగ్ ను ఇంగ్లీష్ వారు ఉరితీసారని అన్నారు. భగత్ సింగ్ ఆసియా సాధన కోసం మనమందరం కలిసికట్టుగా ఉద్యమిద్దమని అన్నారు. బీద ధనికులు అందరూ సమానంగా బ్రతకాలని దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుండెగారి దస్తప్ప, అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్, భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మన్ పాడ్ బాల్ రామ్, ఎంఆర్పిఎస్ పూలే అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గౌరగళ్ల కృష్ణ మౌర్య , ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దోరే పల్లి ఎల్ల పొన్నయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్, డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకులు కనకప్ప తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ :స్వాతంత్ర సమరయోధుడు విప్లవ వీర కిశోరం షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా స్థానిక మక్తల్ లో ఎపి టూ జడ్ మెడికల్ ముందున్న చౌరస్తా కు భగత్ సింగ్ చౌరస్తా గా నామకరణం చేయడం జరిగిందిలి. ఈ సందర్భంగా పీడీఎస్‌యు, పివైఎల్, అంబేద్కర్ యువజన సంఘం, మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93 వ వర్ధంతిని ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతు 1931 మార్చి 23 భగత్ సింగ్, రాజగురు ,సుఖ్దేవులు బ్రిటిష్ సామ్రాజ్య వాదుల చేత అతి చిన్న వయసులో ఉరి తీయబడ్డారు . అమరు లైనారు. 1947లో నల్లదొర లకు అధికారం వచ్చింది. దేశ పాలకులు దేశభక్తిని వదిలి విదేశీ సామ్రాజ్య వాదులకు ఊడిగం చేస్తున్నారు. దేశ సంపదను సార్వ భౌమాత్వాన్ని తాకట్టుపెట్టబడుతున్నారు రాజ్యాంగ హక్కు లను స్వేచ్ఛ స్వతంత్రాలను కాలరాచి నిర్బంధాన్ని అమలు చేస్తున్నారు. కష్టజీవులైన కార్మికులు కర్షకులు దినసరి కూలీలు అర్ధాకళితో అలమటిస్తూనే ఉన్నారు దేశంలో 40 శాతంగా ఉన్న యువజనలు ఉద్యోగ ఉపాధి లేక నిర్వీర్యమైపోతున్నారు మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదు ఖాళీలను భర్తీ చేయలేదు కర్త పరిశ్రమల స్థాపించలేదు ప్రభుత్వ రంగ ప్రవేట్ సంస్థలను ఆధార అంబానీలకు ఇచ్చివేస్తున్నారు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు ఉద్యోగ ఉపాధి లేక యువత దిక్కుతోచని స్థితిలో ఉన్నది ప్రజా సమస్యలు పరిష్కారం చూపలేని మోడీ ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచుతున్నారు "సిఏఏ ,పౌరసత్వ చట్టం తెచ్చి మత వ్యతిరేకతతో ముస్లిం ప్రజలకు ఈ దేశంలో పౌరసత్వం ఇవ్వరాదని ముస్లిం ప్రజలను బయోందోళనలకు గురిచేస్తా ఉన్నారు. చైనా, శ్రీలంక ఇతర దేశాలలో బుద్ధ మతాన్ని నమ్మే ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. బౌద్ధమతం భారతదేశానిదే, అని ఆ దేశాలు పౌరసత్వం ఇవ్వకుండా మన దేశానికి వెళ్లగొడితే, మోడీ వారందరికీ దేశ పౌరసత్వం ఇస్తాడట ఇది సాధ్యమయ్యే పని కాదు కాబట్టి మత మాధారంగా పౌరసత్వం ఇచ్చే నరేంద్ర మోడీ విధానం ముస్లిం మతస్థులను భయపెట్టడానికి చేసే కుట్రగా అర్థం చేసుకోవాలి మతం చాటున కార్పొరేట్ ధనవంతుల ప్రజల సంపదను దోచిపెట్టడానికి మోడీ మతోన్మాదాన్ని ఉపయోగి స్తున్నాడు దేశ ప్రజల్లో అభద్రతాభావాన్ని పెంచే ప్రజల మధ్య విభజన తెచ్చే ఎన్ ఆర్ సి, సి ఏ ఏ చట్టాలను రద్దు చేయాలన్నారు. మణిపూర్ లో రెండు జాతుల మధ్య చిచ్చు రగిలిచ్చి మహిళను వివస్త్రాలు చేసి ఊరేగించి అమా నుషంగా అవమానంగా మహిళలపై అత్యాచార ఘటనలు ఎన్నో జరుగుతూనే ఉన్నాయి. బిజెపి అనుస రిస్తున్న ప్రజాస్వామిక కార్పోరేట్ శక్తులకు కొమ్ముగాస్తు వారికి అనుకూలమైన విధానాలని అమలు చేస్తా ఉన్నారు అయోధ్యలో రామాలయాన్ని దీనికోసం ఉపయోగించు కున్నారు. దేశ సంపదను వారికి దోచి పెట్టే విధంగా ఉపయోగించుకున్నారు. అందుకు యువకులు దీనికి వ్యతిరేకంగా దేశభక్తిని పెంపొందించి మన దేశ రాజ్యాం గాన్ని హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృధ్విరాజ్ ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధూ, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి అజయ్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సలీమ్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కిరణ్ ఉపాధ్యక్షలు భూటో అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శారదా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వెంకటేష్, ఆంజనేయులు, త్రిమూర్తులు, పీడీఎస్‌యూ, పి వై ఎల్ నాయకులు సంధ్య ఆనంద్, మల్లేష్ మహదేవి, నర్సమ్మ శేఖర్, రఘు, గోపి, తద్దితరులు పాల్గిన్నారు.

క్రిష్టా :భగత్‌సింగ్ ఆశయాలను కొన సాగిద్దామని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు డి ఆనంద్ పేర్కొన్నారు. కృష్ణా మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామములో భగత్‌సింగ్ సుఖ్‌దేవ్, రాజుగురుల వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ విముక్తి కోసం ఉద్యమించిన మహనేత భగత్‌సింగ్ అని కొనియాడారు, రాజకీయ నాయకులు దేశ సంపదను సార్వభౌమాత్వాన్ని తాకట్టుపెట్టబడుతున్నారు రాజ్యాంగ హక్కులను స్వేచ్ఛ స్వతంత్రాలను కాలరాచి నిర్బంధాన్ని అమలు చేస్తున్నారు. కష్టజీవులైన కార్మికులు కర్షకులు దినసరి కూలీలు అర్ధాకళితో అలమటిస్తూనే ఉన్నారు దేశంలో 40 శాతంగా ఉన్న యువజనలు ఉద్యోగ ఉపాధి లేక నిర్వీర్యమె పోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాయకులు ఉన్నారు.

ఉట్కూర్ :మోడీ మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకంగా పోరాడుదాం సామ్రాజవాద వ్యతిరేకతే నిజమైన దేశభక్తి అని చాటుదాం అని పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధు అన్నారు స్వాతంత్ర సమరయోధుడు విప్లవ వీర కిశోరం షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా మండలం పరిధిలోని బిజ్వార్ గ్రామంలో పి డి ఎస్ యూ , పీ వై ఎల్ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి యువజనలు గ్రామంలో ఊరేగింపు నిర్వహించి , గ్రామ సెంటర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి సలీమ్, డివిజన్ నాయకులు వెంకట్ రెడ్డి,పిడి యస్ యు, అనీల్, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధు యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ 1931 మార్చి 23 భగత్ సింగ్, రాజగురు ,సుఖ్దేవులు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేత అతి చిన్న వయసులో ఉరి తీయబడ్డారన్నారు . అమరు లైనారు. 1947లో నల్లదొర లకు అధికారం వచ్చింది. కష్టజీవులైన కార్మికులు కర్షకులు దినసరి కూలీలు అర్ధాకళితో అల మటిస్తూనే ఉన్నార ని ఆరోపించారు దేశంలో 40 శాతంగా ఉన్న యువజనలు ఉద్యోగ ఉపాధి లేక నిర్వీర్యమై పోతున్నార ని పేర్కొన్నారు మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదు ఖాళీలను భర్తీ చేయలేదు కర్త పరిశ్రమల స్థాపించలేదు ప్రభుత్వ రంగ ప్రవేట్ సంస్థలను ఆధార అంబానీలకు ఇచ్చివేస్తున్నార ని ఆరోపించారు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు ఉద్యోగ ఉపాధి లేక యువత దిక్కుతోచని స్థితిలో ఉన్నది ప్రజా సమస్యలు పరిష్కారం చూపలేని మోడీ ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచుతున్నార ని పేర్కొన్నారు "సిఏఏ ,పౌరసత్వ చట్టం తెచ్చి మత వ్యతిరేకతతో ముస్లిం ప్రజలకు ఈ దేశంలో పౌరసత్వం ఇవ్వరాదని ముస్లిం ప్రజలను బయోందోళనలకు గురిచేస్తా ఉన్నార ని. చైనా, శ్రీలంక ఇతర దేశాలలో బుద్ధ మతాన్ని నమ్మే ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. బౌద్ధమతం భారతదేశానిదేనేని ఆ దేశాలు పౌరసత్వం ఇవ్వకుండా మన దేశానికి వెళ్లగొడితే, మోడీ వారందరికీ దేశ పౌరసత్వం ఇస్తాడట ఇది సాధ్యమయ్యే పని కాదు కాబట్టి మతమాధారంగా పౌరసత్వం ఇచ్చే నరేంద్ర మోడీ విధానం ముస్లిం మతస్థులను భయపెట్టడానికి చేసే కుట్రగా అర్థం చేసుకోవచ్చున్నారు మతం చాటున కార్పొరేట్ ధనవంతుల ప్రజల సంపదను దోచిపెట్టడానికి మోడీ మతోన్మాదాన్ని ఉపయోగిస్తున్నాడు దేశ ప్రజల్లో అభద్రతాభావాన్ని పెంచే ప్రజల మధ్య విభజన తెచ్చే ఎన్ ఆర్ సి, సిఏఏ చట్టాలను రద్దు చేయాలన్నారు. మణిపూర్ లో రెండు జాతుల మధ్య చిచ్చు రగిలిచ్చి మహిళను వివస్త్రాలు చేసి ఊరేగించి అమానుషంగా అవమానంగా మహిళలపై అత్యాచార ఘటనలు ఎన్నో జరుగుతూనే ఉన్నాయన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజాస్వామిక కార్పోరేట్ శక్తులకు కొమ్ముగాస్తు వారికి అనుకూలమైన విధానాలని అమలు చేస్తా ఉన్నారు అయోధ్యలో రామాలయాన్ని దీనికోసం ఉపయోగించు కున్నారు.దేశ సంపదను వారికి దోచి పెట్టే విధంగా ఉపయోగించు కున్నారు. అందుకు యువకులు దీనికి వ్యతిరేకంగా దేశభక్తిని పెంపొందించి మన దేశ రాజ్యాంగాన్ని హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు గోవర్ధన్ రెడ్డి,లొట్టి గోవిందు, పి వై ఎల్ జిల్లా కమిటీ సభ్యులు బాలకృష్ణ గౌడ్, అరుణోదయ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ అంజి, మహేందర్ పీడీఎస్‌యూ నాయకులు అనిల్ రవి.రాజు కుమార్ పిరికి రాము హనుమన్న, కథలప్ప విద్యార్థి యువజనలు పాల్గొన్నారు

మాగనూర్:మాగనూరు మండల కేంద్రంలో 93వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ కి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలరాజు నివాళులర్పించడం జరిగింది. .మాగనూరు మండల కేంద్రంలో రాజ్ గురుసుకదేవ్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలరాజు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నేటి సమాజంలో యువకులు భగత్ సింగ్ ల దేశం కోసం యువత నిలబడాలని అన్నారు. భగత్ సింగ్ నేటి కూడా యువకుల్లో బతికే ఉన్నారన్నారు. సిద్ధాంతాలు బతికున్నంత కాలం వ్యక్తులకు మరణం ఉండదు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నర్సింలు, డివైఎఫ్ఐ మండల నాయకులు శంకర్, సాకేత్, నయన్, సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు భరత్ కుమార్, జిల్లా నాయకులు ఆంజనేయులు, మాగనూరు శాఖ సెక్రెటరీ, నర్సింలు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



క్రిష్ణాలో..



మక్తల్‌లో..



ఉట్కూరులో..



మాగనూర్‌లో..

పెండింగ్ కేసులు, ఫంక్షనల్ వర్టికల్స్ పై సమీక్ష సమావేశం

నవ తెలంగాణ : నారాయణపేట టౌన్

నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎన్. లింగయ్య సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో మక్తల్ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు పెండింగ్ కేసులపై డీఎస్పీఎన్ లింగయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐ లను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ యన్. లింగయ్య మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏఏ అంశాలు కోడికరించాలని, తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని, కేసుల్లో శిక్షల శాతం పెంచాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలని, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలన్నారు. పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. దొంగ తనాల కేసుల్లో ప్రతిరోజు కేసుల చేదన గురించి అన్ని కోణాల్లో సిసిటి ఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐ లకు సూచించారు. దొంగతనాల నిర్మూలన కొరకు రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునీ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గ్రామాల విపిఓలు పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకం అవుతు సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ చంద్ర శేఖర్, ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, శ్రీనివాసులు, నవీద్, అబ్దుల్ ఖాదర్, ఆచారి, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.



నర్సరీలకు మొక్కల పంపిణీ

నవతెలంగాణ : ఉట్కూర్

మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న నర్సరీలకు ఆపిల్, రైన్ నీలగిరి, అల్లా నేరేడు ,మందారం, రైన్ ట్రీ రావి రామ, సీతాఫలాలు తదితర మొక్కలను నర్సరీ నిర్వాహకులకు పంపిణీ చేశారు. దాదాపు 39,840 మొక్కలు వచ్చినట్లు సమాచారం

అక్షరాస్యతపై అవగాహన

ఉట్కూర్:మండల కేంద్రమైన ఉట్కూర్ లోని ఎస్బిఐ బ్యాంక్ లో ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ బండారి మోసెస్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ ఎస్ కె చాంద్ సుల్తాన్ మాట్లాడుతూ అకౌంట్ లావాదేవీల ఇన్సూరెన్స్ సైబర్ మోసగాళ్ల ప్రభుత్వ పథకాల గురించి సుకన్య యోజన పథకం గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు ప్రజలు పాల్గొన్నారు

నోరూరించే వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్



నవతెలంగాణ - ఉట్కూర్

విద్యార్థులకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పాఠశాల అంటే ఉత్సాహపూరితమైన ఉల్లాసమైన ఆనందయ్యక మైన వాతావరణం కల్పించడంలో భాగంగానే ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నిల్ గుర్తి గ్రామ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామ ఎంపీయుపిఎస్ పాఠశాలలో ప్రతి నెల నాలుగో శనివారం నిర్వహించే నో బ్యాగ్ డే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం వివిధ రకాల వంటకాలతో నోరూరించేలా చేశారు . ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా వారే వివిధ వంటకాలను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించడం, వంట చేయు విధానంను చార్ట్ రూపంలో ప్రదర్శించడంతో పాటు ఆ వంటకాలలో దాగి ఉన్న పోషకాలను కూడా వివరించడం ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు యం.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పాఠశాల అంటే ఉత్సాహపూరితమైన, ఉల్లాసమైన, ఆనందదాయకమైన వాతావరణం కల్పించడంలో భాగంగా నేడు పాఠశాలలో ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు విద్యార్థులు నేడు అనేక రకాలైన వంటకాలను స్వయంగా తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించడం జరిగింది దీని ద్వారా విద్యార్థులను వంటలు చేయు విధానంతో పాటు ఏ వంటకాలలో ఏఏ పోషకాలు దాగి ఉంటాయి అనే అంశాలు అవగాహన చేసుకుంటారన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, సుజాత, లియాకత్, ఆంజనేయులు, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహిళలకు మెరుగైన భద్రత కోసం టి సేఫ్ సర్వీస్

నారాయణపేట టౌన్ :మహిళల ప్రయాణ పర్యవేక్షణ సేవల కోరకు టి సేఫ్ సేవలను ను అందుబాటులోకి తీసుకొచ్చిన తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్. ఎలాంటి మొబైల్స్ ద్వారా అయిన మహిళలు ప్రయాణించే సమయంలో టి సేఫ్ లో పోలీస్ భద్రతా పొందవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు.మహిళలకు మెరుగైన భద్రతను కల్పించడం లో భాగంగా వారు ప్రయాణించే సమయంలో ప్రయాణ పర్యవేక్షణ సేవలు పొందేందుకు దేశం లో తొలి సారిగా తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ విభాగం అందుబాటులోకి తీసుకువచ్చిన టీసేఫ్‌సర్వీస్‌లను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా మహిళలకు ఒక ప్రకటనలో సూచించారు. రాష్ట్రం లో మహిళల భద్రత కోరకు తొలి ప్రాధాన్యతను ఇస్తూ పోలీస్ శాఖ తీసుకుంటున్న అనేక చర్యలతో పాటు వారికి మరింత మెరుగైన భద్రతను కల్పించేందుకు వారు ప్రయాణించే సమయంలో ప్రయాణ పర్యవేక్షణ సేవలను వారికి అందించేందుకు టీ సేఫ్ సర్వీస్ సేవలను పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు.మహిళలు ప్రయాణించే దూరాన్ని టి సేఫ్ మానిటర్ చేస్తుందని రక రకాల మొబైల్ ఫోన్ లకు అనుకూలంగా టి సేఫ్ సేవలు ఉంటాయన్నారు. కావున మహిళలు ప్రయాణించే సమయంలో టీ సేఫ్ ద్వారా పోలీస్ భద్రతను పొందగలరు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల్
ఆదివారం | మార్చి 24, 2024 | www.navatelangana.com

పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ కుట్ర



జోగులాంబ గద్వాల:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాల పై,నాయకులపై ఈడి,సీబీఐ,ఐ వుటీ దాడులు,నిర్బంధాలను వ్యతిరేకిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ వైస్సార్ కార్కిల్ లో సీపీఐ(ఎం) పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేశారు.

విద్యార్థులకు సైకిళ్లు అందజేత



గట్టు: మండల పరిధిలోని సుల్తాన్ పురం గ్రామంలో పిల్లలను జిల్లా పరిషత్ పాఠశాల సుల్తాన్ పురం గ్రామం నుంచి నందిన్నె పాఠశాలకు ఎటువంటి రవాణా సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాల వెళ్లడానికి నిరకరించారు అయితే విషయం తెలుసుకున్న ఎంబీఎఫ్ ఫౌండేషన్ స్టేట్ కన్వీనర్ రాజేంద్రప్రసాద్ గ్రామానికి వెళ్లి అక్కడ విద్యార్థులలో మాట్లాడి వెళ్లడానికి రోజు నడుచుకుంటూ పోయి నేర్చుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని ఆయనకు తెలిపారు. అనంతరం విద్యార్థులకు తల్లిదండ్రులకు దగ్గరికి వెళ్లి వారిని కనీసం సైకిల్ అన్న ఇప్పించండి మీ పిల్లలు కొన్ని అడగగా వారు అంతస్తోమత మా దగ్గర లేదు అని విద్యార్థి తల్లిదండ్రులు చేశారు అందుకని ఈయన 35 వేల రూపాయలు కొంత తల్లిదండ్రుల అమౌంటుతో సైకిళ్ల విద్యార్థులకు ఇప్పించారు ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లాలని విద్యార్థులకు ఆయన సూచించారు. మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలోని ఎంబిఎఫ్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ సాయికుమార్ గ్రామస్తులు విద్యార్థులు ఎంబీఏ ఫౌండేషన్ వాలంటరీలో తదితరులు పాల్గొన్నారు

జీ.పి కార్యదర్శికి ఘన సన్మానం



గట్టు: మండల కేంద్రానికి నూతన పంచాయతీ కార్యదర్శి శివకుమార్ పూలమాలతో శాలువతో ఘనంగా పంచాయతీ కార్యదర్శిని వర్కర్స్ అండ్ వాటర్ మెన్లు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గ్రామా అభివృద్ధికి మా వంతు సహకరిస్తానని ఆయన తెలిపారు.

వరుస సెలవులు..పిల్లలు జాగ్రత్త : ఎస్సై

గట్టు : ఆదివారం హెూలీ పండుగ సందర్భంగా నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి ఎస్సై రామకృష్ణ అన్నారు. శనివారం తన పోలీస్ కార్యాలయంలో ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉండాలి. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశముందన్నారు.ప్రమాదం జరగకుండా ముందస్తుగానే జాగ్రత్తలు పాటించడం మంచిదని ఎస్సై హెచ్చరించారు. పిల్లలు సెల్ఫీలు తీసుకోవడానికి జలపాతాల దగ్గరకు,మత్తడి బావుల దగ్గరికి వెళ్ళకూడదని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలపై అప్రమత్తంగా వ్యవరించాలని ఆయన సూచించారు.జాగ్రత్త తీసుకోవాలని అయన సూచించారు.ప్రమాదాలు జరగకముందే మీ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. పోలీస్ వారి సూచనలు పాటించండి. మీ రక్షణ మా బాధ్యతని ఎస్సై అన్నారు.

పోష్టిక ఆహారంపై అవగాహన

అలంపూర్: పట్టణంలోని వాల్మీకి కమ్యూనిటీ భవనం నందు శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషన్ బి పడాయిబి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కేంద్ర పరిధిలోని లబ్దిదారులు గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలకు పోషంబి పై అవగాహన కల్పించారు. సందర్భంగా డాక్టర్ ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ మాట్లాడుతూ గర్భిణీలు పోషక విలువలు కలిగిన గింజ ధాన్యాలు, ఆకుకూరలు, పప్పు దినుసులు, మాంసకృతులు ఉన్న ఆహార పదార్థాలు ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు. ఎక్కువ పోషక విలువలు కలిగిన తక్కువ ఖర్చుతో కూడిన ఆకుకూరలు, తోటకూర, పాలకూర, కొత్తిమీర, మెంతికూర వంటి వాటిని ఆహారంగా తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని, ఏడు నెలలు నిండిన చిన్నారులకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారము తినిపించాలని సూచించారు. అనంతరం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అక్కమ్మ, అంగన్వాడీలు ఏమేలమ్మ, లక్ష్మీకాంతమ్మ, భారతి, రూపాప్రియా తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్ష ఫీజు వెంటనే తగ్గించాలి

ధరూర్ :తెలంగాణ రాష్ట్రంలో దాదాపు గా ఐదు లక్షల మంది విద్యార్థులు టెట్ పరీక్ష రాసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిసి రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష ఫీజు ను వారికి నచ్చినంత పెంచడం ఎంత వరకు సమంజసం అని టెట్ అభ్యరులుప్రభుత్వంపైమండిపడ్డారు. గతం లో టెట్ పరీక్ష ఫీజు 200రూపాయలు ఉన్న ఫిజ్ ను నేడు 1000 రూపాయలకు పెంచడం ఎంతవరకు న్యాయమని టెట్ అభ్యర్థులు అన్నారు. గతంలో ఒక పేపర్ రాసేవాళ్ళు కు 200వందలు రెండు పేపర్లు రాసే వారికి 300వందలు ఉండేది దాని అమాంతం 1000 రెండు వేలకు పెంచడం వల్ల బీద కుటుంబం లో ఉన్న విద్యార్థులకు తీవ్ర భారం పడుతుంది అని అన్నారు.పెంచిన టెట్ ఫీజ్ ను వెంటనే తగ్గించి పాత పద్ధతి లో కొనసాగించాలనిశోభన్ ప్రకటనలో టెట్ ఫీజు తగ్గించాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు.

22.38 లీటర్ల మద్యం పట్టివేత

నారాయణపేట టౌన్: నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశానుసారం నారాయణపేట మండల పరిధిలోని పేర పళ్ళ గ్రామంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 22.38 అనుమతులు లేకుండా బెల్టు షాపులలో మద్యం విక్రయిస్తున్న కూతల ఆంజనేయులు అనే వ్యక్తి కిరణ షాప్‌లో 15 లీటర్ల మద్యం దాచి ఉంచినట్లు దాని విలువ రూ.11, 129శాతం , అశోక్ అనే వ్యక్తి హెూటల్లో 7.38 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. దాని విలువ రూ.8,118 ఉన్నట్లు పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ అక్రమంగా మద్యం దాచిపెట్టిన అమ్మిన చట్ట ప్రకారమైన చర్యలు తీసుకుంటామని నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

వంద రోజులు పని చేసిన వారికి ఉచిత టైలరింగ్

మాగనూర్: మాగనూరు మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం రోజు కృష్ణా మరియు మాగనూరు మండలాల్లో ఎంజీఎన్ ఆర్ఇజిఏ లో (100) వంద రోజుల పని పూర్తి చేసుకున్న వారికి ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమంపై అవగాహన కల్పించామన్నారు. మహబూబ్ నగర్, (ఎంపీడీవో ఆఫీస్ మాగనూరు మండల కో-ఆర్డినేట్‌లో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, రామకృష్ణారెడ్డి, ఆఫీస్ అపో కృష్ణ , మాపనూర్ వారు హాజరయ్యారు.

గుర్తు తెలియని కారు ఢీ: వ్యక్తికి గాయాలు

క్రిష్టా:గుర్తు తెలియని కారు వ్యక్తికి ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి కాలు తీవ్ర గాయాలైనయి. ఈ విషాదకర సంఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామం వద్ద శనివారం ఉదయం చోటుచేసుకున్నది. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా గుడెబల్లూర్ గ్రామానికి చెందిన కొర్బన్ వెంకటేష్ అనే వ్యక్తికి బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమ ంలో జాతీయ రహదారి 176 పై రాయచూర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. దీంట్లో కోర్బన్ వెంకటేష్ కుడికాలుకు, తలకు తీవ్రమైన గాయాలైనట్టు తెలిపారు. అక్కడక్కడ గాయాలు అయ్యాయని వెంటనే అక్కడున్న స్థానికులు బంధువులు రాయచూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారన్నారు, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పోషణ పక్వాడ్ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు



మల్లకల్: మండల కేంద్రములోని అంగన్వాడీ కేంద్రాల అధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా శనివారం నాడు గ్రామానికి దూరంగ వున్న ఇటుక బట్టీల దగ్గర నివాసముంటున్న వారి దగ్గరకు వెళ్ళి వారి ఆహార అలవాట్ల గురించి తెలుసుకుని పోషకాహారం తీసుకోవాలని, అందులో ఖచ్చితంగా చిరుధాన్యాలు వుండేలా చూసుకోవాలని, అలాగే పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ప్రతిజ్ఞ మరియు హ్యాండ్ వాష్ ద్వారా తెలిపారు. .అలాగే బస్టాండ్ దగ్గరలో వున్న నర్సరీ కూడ సందర్శి చడమైనది .ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీ రంగమ్మ, సురేఖ, మహేశ్వర మ్మ, పుష్పలత,సునీత, నవీన కార్మికులు పాల్గొన్నారు

అప్పారి ఆశయాలను కొనసాగిద్దాం : యూటీఎఫ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అమరజీవి అప్పారి వెంకటస్వామి టిఎస్‌యుటిఎఫ్, ఆశయాలను కొనసాగిద్దామని యూట్యూబ్ నాయకులు తెలిపారు. శనివారం టిఎస్‌యుటిఎఫ్, జిల్లా కార్యాలయం లో ప్రధాన కార్యదర్శి ఎమ్, గోపాల్ మాట్లాడుతూ త్యాగాల పునాదులపైననే ఏ ఉద్యమాలైన నిర్మించబడుతాయి. భవనం కనిపిస్తుంది కానీ ఆ పునాదులు కనిపించకపోవచ్చు, పునాదులు గట్టిగ ఉంటేనే భవనం బలంగా ఉంటుంది. ఆ పునాది అప్పారి అయితే అభవనం ఏపీయూటీఎఫ్,టిఎస్‌యుటిఎఫ్,18 సంవత్సరాలు పనిచేశారని తెలిపారు. జీవితాన్నంత ఉద్యమానికి అంకితం చేశారన్నారు. సమయపాలనలో, ఆర్థిక క్రమశిక్షణలో, మిలిటెంట్ పోరాటంలో వారు నేటి తరానికి ఆదర్శనీయులు. రీ గ్రూప్ స్కేల్స్ సాధనలో, ఉపాధ్యాయులకు సెలవులు సాధించడంలో, హెచ్ఆర్ఎ, పెంపులో, ఎఎఎస్, సాధించడంలో ప్రతి ఫలితంలో అప్పారి కృషి కనిపిస్తుంది. వారు అమరులైన తరువాత మన సంఘం సాధించిన విజయాలు ను రద్దు చేయించడంలో 2002 డిఎస్‌సి, ఓపిఎస్, ను సాధించడంలో కూడా వారే మనకు స్ఫూర్తి. నేటి తరం ఉపాధ్యాయులకు పోరాటాల కృషి తెలియక పోవడం వల్లనే నేడు జరుగుతున్న పోరాటల్లో జన సంఖ్య తక్కువగా కనిపిస్తుందన్నారు. గత నాయకుల పోరాట చరిత్ర ను నేటి తరానికి వివరించడం నాయకులుగా మన బాధ్యత ఉన్నది. మనం ఏమరుపాటున ఉంటే -2020 లాంటి చట్టాలు మన విద్యారంగాన్ని నాశనం చేసే ప్రమాదం ఉన్నది. మనం చేసే పోరాటల శక్తి పెరగాలి పిఎఫ్ఆర్‌డిఎ, చట్టం రద్దు కావాలి ఓపిఎస్, ను సాధించుకోవాలి, ఎన్ఈపి, -2020 ని రద్దు చేయించుకోవాలి. ప్రభుత్వ విద్యారంగానికి తగిన నిధులు సాధించుకోవాలి. విద్యారంగా మరియు ఉపాధ్యాయుల సమస్య లు సాధించుకోవాలి.

నూతన ఆర్థిక విధానాలను అమలు చేస్తున్న నేటి పాలకులు డిఎ, మంజూరిలో జ్యాప్యం, అమల్లో జ్యాప్యం చేయడం వల్ల ఆర్థికంగా నష్ట పోతున్నాము. గత సెప్టెంబర్ లో ఆగిపోయిన పదోన్నతులు కొనసాగించాలి, ఈ వేసవి సెలవులు ముగిసే లోపే బదిలీలు చేపట్టాలి.ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి టీచింగ్ ఎన్ఓఎన్, టీచింగ్ పిఓఎస్‌టి, ల ను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి చక్రధర్, జిల్లా కార్య దర్శులు హుస్సేన్, చంద్రకాంత్, మండల బాద్యులు చిరంజీవినాయుడు, జయచంద్ర కుమార్, తిమ్మన్న, సుదర్శన్,శ్రీధర్, చిన్న నరసింహులు,బీచుపల్లి పాల్గొన్నారు.



భగత్ సింగ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశంలో స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం భారతదేశ ప్రజలు భగత్ సింగ్ స్ఫూర్తితో మరో స్వాతంత్ర సంగ్రామానికి సన్నద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ లోని హమాలీ అడ్డా వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ 23 సంవత్సరాల లేత ప్రాయంలో ఈ దేశంలో స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం ప్రజల యొక్క అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తీకరించే భావ ప్రకటన కోసం పోరాడి అమరుడయ్యారన్నారు. నాటి పాలకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన తల వంచక దేశ స్వాతంత్రం కోసం ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం నవ్వుతూ తన ప్రాణాన్ని అర్పించారని అన్నారు.ఈ దేశ స్వాతంత్రం కోసం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పీడిత ప్రజలను సంఘటిత పరిచి చైతన్యపరిచిన మహెూన్నతుడు భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఈ దేశం పై వాలుతున్న సామ్రాజ్యవాద గద్దలను తరిమి వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు దేశంలో వాక్ భావ ప్రకటన స్వాతంత్రాలను కనుమరుగాయని ప్రజలు తమ యొక్క భావాలను తమ యొక్క అభిప్రాయాలను వ్యక్తీకరించే స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు ప్రజల ఆచారాలు వ్యవహారాలు అలవాట్లు తినే తిండి పైన ప్రభుత్వాలు వివక్ష చూపడం సరైనది కాదన్నారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన గల మేతే ప్రతిపక్షాలను మేధావులను అక్రమ అరెస్టులతో నిర్బంధాలకు గురిచేయడం ప్రజాస్వామ్య విధానమని అనిపించు కోదన్నారు. రాజ్యాంగం కల్పించిన కనీస ప్రాథమిక హక్కులను కూడా ప్రభుత్వాలు అమలు చేయకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు .ప్రజల అభిప్రాయాలకు వాళ్ళ భావాలకు విరుద్ధంగా దేశంలో పరిపాలన కొనసాగుతుందని ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాలను అణచివేస్తున్నారన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భారతదేశంలోని ప్రజలను వివిధ వర్గాలుగా విడగొడుతున్నారని అన్నారు భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలను సంఘటిత పరిచి దేశంలో స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం జరిగే పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ ఉప్పేర్ నరసింహ బాలు, రఘు, జయన్న ఎల్లప్ప వెంకటేష్, మౌలాలి భాస్కర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

అలంపూర్:భగత్ సింగ్ 93 వ వర్ధంతి కార్యక్రమాన్ని అలంపూర్ మండల కేంద్రంలోని కేవీపీఎస్ కార్యాలయం నందు డివైఎఫ్ఐ, కేవీపీఎస్, ప్రజా నాట్యమండలి సంఘాల అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బంగారు రఫీ, బి.నరసింహ, కేవీపీఎస్ మండల కార్యదర్శి కె.నాగరాజు, ప్రజానాట్యమండలి నాయకులు ఆశన్న లు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. 1931 మార్చి 23న భగత్ సింగ్, సుక్ దేవ్, రాజ్ గురు లను ఉరి తీశారని వారు దేశం కోసం ప్రాణాలు అర్పించారన్నారు.1922 వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగిన ఘటనను ఆసరా చేసుకొని గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమం వెనక్కి తీసుకోవడంతో ఆనాడు యువ నాయకత్వం అసంతృప్తి చెంది నూతన మార్గం కోసం అన్వేషించడం జరిగిందన్నారు. ఆ సందర్భంగా వారు భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, బటుకేశ్వర్ దత్ లాంటి నూతన జాతీయ విప్లవకారులు ఉద్భవించారని అన్నారు. జలియన్ వాలబాగ్ ఘటనతో భగత్ సింగ్ తన 12వ ఏటనే ఆ స్థలాన్ని సందర్శించి స్ఫూర్తి పొందారని, తన 14వ ఏటా స్కూల్ బహిష్కరణ, బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేశాడని, హిందూస్తాన్ రిపబ్లిక్ అర్మీలో సభ్యుడుగా చేరడం జరిగిందని,1925 లో మొదటి సారి అరెస్ట్ వారెంట్ జారీ చేశారనీ అన్నారు.1928 సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూనిస్టులను, కార్మిక ఉద్యమాలను అణచి వేయడానికి ప్రజా భద్రత బిల్లు, పారిశ్రామిక బిల్లు ఇవి రెండు విప్లవ పోరాటాలను అణచివేసేవే అని వీటి ద్వారా ప్రజలకు రైతులకు అన్యాయం జరుగుతుందని భగత్ సింగ్, బటుకేశ్వర్ ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంటుపై పొగబాంబు వేశారని, అక్కడి నుండి తప్పించుకోకుండా నినాదాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్, ఎస్.శ్రీనివాసులు, మహేష్, వర్మా, ఆనందు పాల్గొన్నారు.



తాగునీరులేక తంటాలు



నవతెలంగాణ : ఉండవెల్లి

మిషన్ భగీరథ నీళ్ల ప్రభావం అంతగా లేకపోవడంతో. కృష్ణా నదిలో నీటి ఎద్దడి ఏర్పడి మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయము నీటి సమస్యకు గ్రామాల్లో దారితీసింది. జిల్లా ఉన్నత అధికారులు ముందస్తుగా పసిగట్టి నీటి ఎద్దడి నివారణకు గ్రామ పంచాయతీ పరిధిలో ఎండాకాలంలో నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో మండల స్థాయి అధికారులు గ్రామాల్లో నిరంతరం నీళ్ల సరఫరాకు గతంలో పనిచేసి నీళ్ల సమస్యలున్న చేతి బోర్ల మోటార్లను మరమ్మతులు చేయించే పనులు అధికారులు నిమగ్నమయ్యారు. మండలంలోని స్పెషల్ అధికారులు పర్యవేక్షణ చేసి ప్రతి గ్రామంలోనూ చేతిపంపులు మోటర్లు పనిచేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు.23 .24 సంవత్సరములో. వర్షాలు అను కున్నంతగా కొరక పోవడంతో కరువు ఏర్పడి భూగర్భ జలాలు పడిపోయాయి. దీంతో పంట పొలాల్లోని బోర్లు కూడా మోటార్లకు నీళ్ల అందక డ్రై అయిపోయి పంట పొలాలు కూడా ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో కూడా ఇదే దుస్థితి కొనసాగుతుంది. భూగర్భ జలాలు పూర్తిగా పడిపోవడంతో మోటర్లు బిగించిన కూడా నీళ్ల అందే దుస్థితి లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి అధికారులకు తలకు మించిన భారంగా ఏర్పడింది. బోర్లను లీజుకు తీసుకొని వాడుకుందాం అంటే రైతుల పొలాలు గ్రామానికి అందుబాటులో లేకపోవడం. సమస్యగా మారింది. అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేసి పాత బోర్లు చేతిపంపులు వాడకం కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

పెరిగిన జనాభాకు సరిపోని నీళ్ల సరఫరా.

అధికారులు ప్రణాళిక రూపొందించి పది సంవత్సరాల కింద వేసిన ప్రణాళిక బట్టి చూస్తే నేడు జనాభా పెరగడం వలన అప్పటి ప్రణాళిక పరిస్థితులను బట్టి ఇప్పుడు జనాభాకు నీళ్ల సరిపోని పరిస్థితి ఏర్పడింది. సగటు మనిషి రోజుకి 100 లీటర్లు అవసరమని అధికారులు వెల్లడించారు. ఒక గ్రామ పంచాయతీలో సుమారు 3000 జనాభా ఉంటే ఆ గ్రామానికి 3 లక్షల లీటర్ల అవసరం కానీ అధికారులు శాలీచాలకనీలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ జంతువులకు నీళ్ల పోసుకుని దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లోని చేతి మోటార్ల ద్వారా నీళ్ల సరఫరా నిరంతరం కొనసాగిస్తే వీటి సమస్య ఉండగానే స్థానికులు కోరుతున్నారు.



వీటి సమస్య లేకుండా చూస్తాం.

గ్రామాల్లోనూ ఎండాకాలంలో నీటి ఎద్దడి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు మిషన్ భగీరథీ ఏఈ ఇషద్ అన్నారు. గ్రామాల్లోనూ గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి గ్రామానికి నాలుగు రెండు మోటార్లను పరిశీలన చేసి పూర్తిస్థాయిలో వాడకానికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని 16 గ్రామపంచాయతీలోని సుమారు 50 మోటర్లు చేతి పంపులను గుర్తించాం. అసలే నీళ్ల లేనిచోట ఫ్లోరైడ్ వాటర్ ఉన్నచోట ప్రత్యేకంగా చొరవ తీసుకొని అక్కడ ట్యాంకుల ద్వారా బోరు మోటర్ లీజు తీసుకొని నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ మూడు నెలల కాలం నీళ్లను వృధా చేయకుండా ప్రతి నీటి బిందువును అవసరానికి మాత్రమే ఉపయోగించుకోవాలని వారు కోరారు.

మిషన్ భగీరథి ఏఈ విషద్.

విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

మాగనూర్:మాగనూరు మండలం వడ్వట్ గ్రామంలో జడ్.పి. హెచ్ ఎస్ వడ్వాట్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) క్లాస్ మేజిస్ట్రేట్. జడ్పీహెచ్ వడ్వాట్ పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల డ్రాపౌట్ సమస్యకు సంబం ధించిన విషయంపై విచారణ చేయడానికి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ,ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఇవాళ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించుకొని, వారికి కూడా కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అశోక్ శ్యామల, మాట్లాడుతూ,విద్యార్థులకు ఏ చిన్న సమస్య వచ్చినా తమ హెల్ప్ లైన్ 1098 వెంటనే ఫోన్ చేయాలన్నారు.విద్యార్థుల కోసమే తాము 100 మందిని పనిచేస్తున్నామన్నారు. ఎప్పటికీ తాము అందుబాటులో ఉంటామని, శ్రద్ధగా చదువుకోవాలని, బడులు మానవద్దని పిలుపునిచ్చారు.ఎవరైనా బాల్యవివాహాలు చేపట్టినట్లయితే తగిన చర్యలు ఉంటాయని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు అనిత,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ -అశోక్ శ్యామల, సభ్యులు యాదయ్య, రాధా, కమల కవిత, బాలరాజు, వడ్వాట్ గ్రామ పెద్దలు నరసింహులు, శ్రీను, రవీందర్ , పోలీసు సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పాటశాల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



లోక్ అదాలత్‌తోనే కేసులు పరిష్కారం

నారాయణపేట టౌన్ ఏ :లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన కో ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతు ఈ నెలలో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా 3,438 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. కృష్ణ మండలంలో 481 కేసులు డిస్పోజల్ అయినందున ఎస్సై నవీద్ ను అభినందించారు. అందరూ ఎస్సై లతో చార్జిషీట్ పెండింగ్ గురించి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు క్లియర్ చేసుకోవాలని జడ్జి ఆదేశించారు.ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కేసులపై జడ్జి సమీక్షించారు. వారంట్లు పెరుగుతు ఉన్నాయని అన్నారు. అలాగే ఫోక్సు కేసులపై సమీక్షించారు. మే 11 జరిగే లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.5,500 కేసులు టార్గెట్ గా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నర్వ పోలీస్ స్టేషన్ను అభినందించారు. అలాగే ఆన్లైన్ ట్రెండింగ్, యాక్సిడెంట్ కేసులపై న్యాయమూర్తి సమీక్షించారు. ఫిబ్రవరి, 29- 2024 పెండింగ్ క్రిమినల్ కేసులపై సమీక్షించారు. యు టి పి ఎస్‌ల పై సమీక్షించారు. కోర్టు మరమ్మతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ సీవిల్ జడ్జి జకియా సుల్తానా, జూనియర్‌సివిల్ జడ్జి కోస్గి ఫార్ హిన్ బేగం, పిపి.ఏ. బాలప్ప, ఆర్డీవో, డీఎస్పి, సీఐ ,ఎస్ఐ, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మరికల్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఆంజనేయులు ఎన్నిక

మరికల్ :మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ,కుంభం శివకుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి, చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి విస్తృతంగా పనిచేస్తానని అన్నారు.రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో గ్రామ గ్రామాన పార్టీ విస్తృతంగా చేసి పార్లమెంట్ ఎన్నికల్లో వంశిచందర్‌ను,కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నాయకులు సూర్యమోహన్ రెడ్డి,పి రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అంజలి రెడ్డి, రామకృష్ణ, టైసన్ రఘు, సత్తయ్య ,పి రఘు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



నత్త నడకన కొనసాగుతున్న ధన్వాడ ఆర్టీసీ బస్టాండ్ పనులు

ధన్వాడ : ధన్వాడ మండల కేంద్రంలో గత ప్రభుత్వం హయాంలో 50 లక్షల వ్యయంతో కొనసాగుతున్న ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులు ప్రస్తుతం నత్తనడకన కొనసాగుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు నేటికీ వీటిని పరిశీలించిన దాఖలాలు లేవని ధన్వాడ మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ధన్వాడ మండల కేంద్రంలో కనీసం ఆర్టిసి బస్టాండు ఏర్పాటు చేస్తే రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని ధన్వాడ మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి పెండింగ్లో కొనసాగుతున్న ధన్వాడ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ధన్వాడ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

